# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి:13 సంచిక:247 వరంగల్, 25-6-2026 , గురువారం పేజీలు: 8 వెల: 1.00


## మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..

-మల్హార్ రావు : యువత మత్తుకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కొయ్యూర్ ఎస్ఐ మహేందర్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడారు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు బుధవారం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో యువత గంజాయికి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఉండే విధంగా అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గోడపత్రికలను ముద్రించి వాటిని అందరికీ కనిపించే విధంగా అంటించడం జరిగిందని తెలిపారు.

## ఇరాన్‌కు రండి.. ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు

జులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్‌లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను



ఇరాన్ ఆహ్వానిస్తోంది

కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు ప్రధాని మోదీ స్వయంగా హాజరవుతారా లేదా భారత తరపున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారత్-ఇరాన్ మధ్య ఇంధనం, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, చాబహార్ నౌకాశ్రయం వంటి కీలక అంశాల్లో సహకారం కొనసాగుతోంది.

## నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం: పార్టీ నేతలకు సీఎం రేవంత్ వార్నింగ్

హైదరాబాద్: ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో రేపటి నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, దేశవ్యాప్తంగా



భాజపా రాజకీయ వ్యూహాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల నిర్వహణ విషయంలో జరిగిన పరిణామాలను పీసీసీ అధ్యక్షుడు ప్రస్తావించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే ప్రమాదం ఉందని, ప్రతి అర్హత కలిగిన ఓటు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు.



## SIR జాబితా నుంచి పేరు తొలగిస్తే రేషన్ ఇవ్వరా?.. సుప్రీంకోర్టు ఆశ్చర్యం

న్యూఢిల్లీ, జూన్ 24: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

దీంతో పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్. ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.




## రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు... కేటీఆర్ సెటైర్లు

ఖమ్మం జిల్లా, జూన్, 24 రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు.

విలేకర్లకు అన్యాయం చేశారు..

సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆ నలుగురివి మాయమాటలు.. ప్రజలు నమ్మొద్దు: భట్టి విక్రమార్క

ఖమ్మం, జూన్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు(బుధవారం) వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు.

కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర



నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

రైతులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలం: తుమ్మల

రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

భారతశక్తి®
VOICE OF INDIAN

# లక్షల లెక్కలు కాగితాలపై? కోట్ల లెక్కలు క్షేత్రస్థాయిలో!

మనం ఎప్పుడూ కొన్ని తప్పుడు ప్రశ్నలు అడుగుతూంటాం.ఒక ఎంపీ జీతం ఎంత?ఒక ఎమ్మెల్యేకు ఎన్ని అలవెన్సులు వస్తాయి?ప్రజాప్రతినిధులకు ఎన్ని సౌకర్యాలు ఉన్నాయి? ఇలాంటివే?సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో, టీ స్టాళ్ల దగ్గర? ఈ చర్చ ఎక్కువగా జరుగుతుంది. కానీ ఈ క్రమంలో అవసరమైన ఓ ప్రశ్న మాత్రం ఎక్కడో మిస్సవుతోంది. అదేంటో తెలుసా?ఒక ఎంపీ కావడానికి ఎంత ఖర్చవుతుంది? ఒక ఎమ్మెల్యే సీటు గెలవడానికి ఎంత డబ్బు ఖర్చవుతుంది అని. ఎందుకంటే ..2024 ఎన్నికల్లో భారతదేశం ఖర్చు చేసిన మొత్తం అమెరికా ఎన్నికల ఖర్చును కూడా దాటిపోయింది. అదెంత..అలా ఎలా జరిగింది అంటారా?దేశం మొత్తం కలిపి 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఖర్చైన మొత్తం డబ్బు దాదాపు ?1.35 లక్షల కోట్లు అని నివేదికలు చెబుతున్నాయి. ఈ సంఖ్య ఎంత పెద్దదంటే? భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు? ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రజాస్వామ్యంగా కూడా మారుతోందా అనే ప్రశ్నను లేవనెత్తే స్థాయిలో ఉంది.ఎన్నికల ఖర్చు గ్రాఫ్ 2014 ? ?30,000 కోట్లు2019 ? ?60,000 కోట్లు 2024 ? ?1,35,000 కోట్లుఅంటే? కేవలం 10 ఏళ్లలో ఎన్నికల ఖర్చు నాలుగు రెట్లు పెరిగిందిఎన్నికల సంఘం ప్రకారం ఒక లోక్‌సభ అభ్యర్థి గరిష్టంగా ?95 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి. ఎమ్మెల్యే అభ్యర్థులకు కూడా పరిమితి ఉంది. కాగితాలపై చూస్తే అంతా బాగానే కనిపిస్తుంది. కానీ రాజకీయాలను దగ్గరగా గమనించే వారికి ఒక విషయం స్పష్టంగా తెలుసు.ఎన్నికలు నామినేషన్‌తో మొదలవ్వవు. దానికి నెలల ముందు నుంచే మొదలవుతాయి. ప్రచారానికి టీమ్ లు , సోషల్ మీడియా టీమ్‌లు, సర్వేలు, వ్యూహకర్తలు, కార్యకర్తల నిర్వహణ, సమావేశాలు, ర్యాలీలు? ఇవన్నీ అధికారిక లెక్కల్లో కనిపించవు.అందుకే ఒక తీవ్రమైన పోటీ ఉన్న ఎంపీ స్థానం కోసం ?30 కోట్ల నుంచి ?50 కోట్ల వరకు ఖర్చవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని అసెంబ్లీ స్థానాల్లో కూడా ఖర్చు ?10 కోట్ల నుంచి ?25 కోట్ల వరకు వెళ్తోందని అంచనాలు ఉన్నాయి.ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే పోస్టర్లు, పాంప్లేట్లు, కొన్ని సభలు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. డిజిటల్ వార్ రూమ్స్. డేటా అనలిటిక్స్. మీడియా ప్రకటనలు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు. ప్రత్యేక పీఆర్ టీమ్ లు. హెలికాప్టర్లు. భారీ కాన్వాయ్‌లు. వేలాది మంది కార్యకర్తల నిర్వహణ. ఇవన్నీ చూస్తే? ఎలక్షన్స్ ఇప్పుడు కార్పొరేట్ మార్కెటింగ్ క్యాంపెయిన్ గా అనిపిస్తున్నాయి.ఖచ్చితంగా చెప్పాలంటే ?ఒక కంపెనీ తన ఉత్పత్తిని అమ్మడానికి ఎంత ప్లాన్ చేస్తుందో? రాజకీయ పార్టీలు కూడా ఓటును పొందడానికి అంతే ప్రణాళికతో పనిచేస్తున్నాయి.సంఖ్య వినడానికి పెద్దగా అనిపిస్తుంది. కానీ దాని పరిమాణం అర్థం కావాలంటే మరో కోణంలో చూడాలి. ఆ డబ్బుతో వేలాది ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించవచ్చు. వందలాది ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించవచ్చు. లక్షల మంది విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించవచ్చు. కానీ ఆ మొత్తం డబ్బు కేవలం కొన్ని వారాల ఎన్నికల ప్రచారంలో ఖర్చయిందంటే ఆశ్చర్యం వేస్తుంది. ఇవి లేకుండా ఎన్నికలలో పోటీ చెయ్యలేమా అంటే..పోటీ ప్రపంచంలో తప్పదు అంటారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం, బంగారం, బహుమతులు పట్టుబడ్డాయనే వార్తలు మనం తరచూ చూస్తుంటాం. కానీ వాటి మొత్తం విలువ ఎప్పుడైనా గమనించారా?2019 ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు, బంగారం, మద్యం, డ్రగ్స్ తదితర వస్తువుల విలువ ?3,477 కోట్లు.2024లో అది ?10,000 కోట్లకు పైగా చేరింది.అంటే ఐదేళ్లలో దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. పట్టుబడింది ఇంత ఉంటే? పట్టుబడనిది ఎంత ఉంటుంది? ఒక్క సారి ఆలోచించండి.మనం ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌కు వెళ్తాం. కొన్ని నిమిషాల్లో పని అయిపోతుంది. కానీ ఆ ఒక్క ఓటు కోసం రాజకీయ వ్యవస్థ ఎంత ఖర్చు పెడుతోందో లెక్కలు తెలిస్తే మతిపోతుంది. అంచనాల ప్రకారం 2024 ఎన్నికల్లో ఒక్కో ఓటరుపై సగటున దాదాపు ?1,400 ఖర్చయింది. అంటే నలుగురు ఓటర్లు ఉన్న ఒక కుటుంబం కోసం సగటున ?5,600.ఒక ఓటు కోసం ఇంత ఖర్చు పెట్టే వ్యవస్థ? ఆ ఓటు వెనుక ఉన్న పౌరుడి జీవితాన్ని మెరుగుపరచడానికి ఎంత ఖర్చు పెడుతోంది? అని.ప్రజాస్వామ్యం అందరికీ అవకాశం ఇవ్వాలి. కానీ ఎన్నికలు రోజు రోజుకీ మరింత ఖరీదైనవిగా మారుతున్న కొద్దీ ఒక ప్రమాదం పెరుగుతోంది. సామర్థ్యం ఉన్నవాళ్లు కాదు? సంపద ఉన్నవాళ్లు ముందుకు వచ్చే పరిస్థితి ఏర్పడుతోంది.ఎన్నికలు అంటే అభ్యర్థుల మధ్య పోటీగా కాకుండా? ఆర్థిక శక్తుల పోటీగా మారే ప్రమాదం వచ్చేసింది. ఈ క్రమంలో రాజకీయాల్లోకి రావాలనుకునే ఒక సాధారణ ఉపాధ్యాయుడు, ఒక రైతు, ఒక సామాజిక కార్యకర్తకు నిజంగా అవకాశం ఉంటుందా?అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే నాయకుల జీతాలను మాత్రమే కాదు? ఎన్నికల్లో ప్రవహిస్తున్న డబ్బును కూడా ప్రశ్నించారు.

# బంగారు కొండలతో రూ.150 కోట్ల పైనే ఆదాయం

కర్నూలు, జూన్ 24,

రాయలసీమ పసిడి సీమగా మారనుంది. కరవు సీమలో బంగారు పంటలు పండనున్నాయి. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలోని బంగారు గనులలో బంగారు ఉత్పత్తి ప్రారంభం కానుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బుధవారం రోజున జొన్నగిరి బంగారు ప్లాంట్ ప్రారంభం అయింది. ఈ ప్లాంట్ ద్వారా తొలి సంవత్సరం 400 కిలోలు, రెండో సంవత్సరం వేయి కేజీల బంగారం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ తర్వాత ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏడాదికి 2 వేల కేజీలకు పెంచనున్నారు.కరవు సీమ రాయలసీమలో బంగారు పంటలు పండనున్నాయి. దేశంలోనే తొలి ప్రైవేట్ బంగారు గనిగా పేరొందిన.. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ బంగారం ఉత్పత్తికి సిద్ధమైంది. సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బుధవారం జొన్నగిరి బంగారు గనులు ప్రారంభం అయ్యాయి. కర్నూలు జిల్లా జొన్నగిరితో పాటుగా మరికొన్నిచోట్ల బంగారు నిక్షేపాలను గుర్తించిన నేపథ్యంలో రాబోయే రోజులలో దేశంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారుగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అధికారుల అంచనా. ఇక జొన్నగిరిలో సుమారుగా 50 టన్నుల బంగారు నిక్షేపాలు ఉన్నట్లు ఏపీ గనుల శాఖ అంచనా వేస్తోంది. జొన్నగిరితో పాటుగా రామగిరి, జవ్వాకుల, చిగురుకుంట బిస్నాతం ప్రాంతాలలో బంగారు నిక్షేపాలను గుర్తించినట్లు ఏపీ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా చెప్తున్నారు.




1500 ఎకరాల్లో జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ ..

జొన్నగిరిలో 1500 ఎకరాలను బంగారు గనుల తవ్వకం కోసం పదేళ్ల కిందటే ఏపీ ప్రభుత్వం కేటాయించింది. అయితే కేటాయించిన భూమిలో ఇప్పటివరకు కేవలం 500 ఎకరాల పరిధిలో మాత్రమే బంగారం అన్వేషణ కోసం చర్యలు చేపట్టారు. ఈ 500 ఎకరాలలో 13 టన్నుల వరకు బంగారం ఉండే అవకాశం ఉందని అధికారుల అంచనా. మిగతా వేయి ఎకరాల్లో బంగారాన్ని అన్వేషించే పనులను తర్వాతి దశలో చేపట్టనున్నారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి అయితే.. 1500 ఎకరాలలో నిక్షిప్తమైన 50 టన్నుల బంగారాన్ని వెలికి తీయనున్నారు.బంగారు గనుల తవ్వకానికి భారీ పెట్టుబడి, ప్రత్యేక నైపుణ్యం అవసరం ఉంటుంది. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ద్వారా ప్రైవేట్ సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించింది. అలాగే గత కొన్నేళ్లుగా బంగారం వెలికితీతతో గణనీయమైన తగ్గుదల ఉన్నట్లు ముకేష్ కుమార్ మీనా చెప్తున్నారు. గతంలో ఒక టన్ను మట్టి నుంచి సుమారు మూడు గ్రాముల బంగారం లభించేదని.. ప్రస్తుతం ఆ రేటు టన్నుకు ఒక గ్రాముకు పడిపోయిందంటున్నారు. ఒక టన్ను మట్టి నుంచి లభించే బంగారం పరిమాణం 0.8 గ్రాముల కంటే తక్కువకు పడిపోతే, మైనింగ్ కార్యకలాపాలు లాభదాయకం కాకుండా పోతాయని ముఖేష్ కుమార మీనా వివరించారు.ఇక జొన్నగిరి ప్రాజెక్టును జియోమైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించనుంది. ఇందుకోసం 405 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టింది. జొన్నగిరి మైన్ ద్వారా సుమారుగా 700 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. వీరిలో 80 శాతం మంది మన రాష్ట్రానికే చెందిన వారు ఉండనున్నారు. జొన్నగిరి బంగారు గనుల నుంచి 2026-27 ఆర్థిక సంవత్సరంలో 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేస్తారు. ఆ తర్వాతి ఏడాది ఉత్పత్తి సామర్థ్యాన్ని 1000 కేజీలకు పెంచుతారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని ఆ తర్వాతి దశలో 2 వేల కేజీలు ( 2 టన్నులు) పెంచాలని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు జొన్నగిరిలో బంగారం ఉత్పత్తిపై ఏపీ ప్రభుత్వానికి నాలుగు శాతం రాయల్టీ లభిస్తుంది. ఈ లెక్కన మొదటి ఏడాదిలో 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేశారనుకుంటే.. రాష్ట్ర ప్రభుత్వానికి రూ.57 కోట్లు రాయల్టీ రూపంలో లభిస్తుంది. అలాగే ఉత్పత్తి 900 కేజీల నుంచి వేయి కేజీల వరకూ ఉన్నప్పుడు రూ.144 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకూ ఏపీ ప్రభుత్వానికి ఆదాయం లభించనుంది. అలాగే స్థానిక యువతకు ఉద్యోగాలు లభిస్తాయి. లాజిస్టిక్స్, సేవల రంగంలోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

====================

# పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసిన వైసీపీ కాపు మిషన్


కాకినాడ జూన్ 24,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన మలుపు తిరుగుతున్నాయి. గత ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలపై తీవ్రంగా మేధోమథనం చేస్తోంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు, పాలనాపరమైన లోపాలపై పోరాటం కంటే.. వైసీపీ నాయకత్వం ప్రస్తుతం సామాజిక సమీకరణాల పునర్నిర్మాణంపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో తాము ఘోర పరాజయం పాలుకావడానికి, కూటమి చారిత్రాత్మక విజయం సాధించడానికి ప్రధాన కారణం.. కాపు సామాజికవర్గం ఒకేతాటిపైకి రావడమేనని వైసీపీ గట్టిగా నమ్ముతోంది. ఈ మార్పునకు సూత్రధారి పవన్ కల్యాణ్ అని డిసైడ్ అయిన జగన్ .. ఇప్పుడు పవన్ నుంచి కాపులను దూరం చేసే ఒక వ్యూహాత్మక మిషన్ ను తెరపైకి తెచ్చారు. పవన్ కల్యాణ్ ఎప్పటికీ తమ వైపు వచ్చే అవకాశం లేదని తేలిపోవడంతో.. ఆయనకున్న ప్రధాన ఓటు బ్యాంకు పునాదులను కదిలించడమే లక్ష్యంగా వైసీపీ ఒక సరికొత్త పొలిటికల్ గేమ్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా వైసీపీలోని కీలక కాపు నాయకులను రంగంలోకి దించారు. పవన్ కల్యాణ్ కేవలం చంద్రబాబు ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, కాపు సామాజికవర్గానికి దక్కాల్సిన డిప్యూటీ సీఎం లేదా పవర్‌ను త్యాగం చేశారని ప్రచారం చేయడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం. పవన్ పై కాపు యువతలో, ఆ సామాజికవర్గ పెద్దల్లో నమ్మకం తగ్గించడం ద్వారా వారిని జనసేన నుండి దూరం చేయవచ్చనేది వైసీపీ ఆలోచన.అయితే, ఇక్కడే వైసీపీ ఒక పెద్ద పొలిటికల్ లాజిక్‌ను మిస్ అవుతోంది. కాపు సామాజికవర్గం పవన్ కల్యాణ్ వైపు భారీగా నిలిచిన మాట వాస్తవమే అయినప్పటికీ.. పవన్ వెంట కేవలం ఒకే ఒక్క సామాజికవర్గం లేదు. ముఖ్యంగా ఏపీలోని యువత , కులాలకు అతీతంగా ఉన్న న్యూట్రల్ ఓటర్లు, మహిళల్లో పవన్ కల్యాణ్‌కు ఒక విలక్షణమైన క్రేజ్ ఉంది. కూటమి ప్రభుత్వంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, క్షేత్రస్థాయి పర్యటనలు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయి. కాబట్టి పవన్‌ను కేవలం 'ఒక్క కులానికే' పరిమితం చేయాలని చూసే వ్యూహం క్షేత్రస్థాయిలో ఎంతవరకు సక్సెస్ అవుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నే.వైసీపీ కాపు నేతలు చేసే విమర్శల వల్ల కాపు సామాజికవర్గంలో ఎంతమంది పవన్‌ను అనుమానిస్తారో చెప్పడం కష్టం. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కాపు సామాజికవర్గానికి మంచి ప్రాధాన్యత దక్కింది. పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా అత్యంత కీలకమైన శాఖలను నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో వైసీపీ చేసే చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ అనే విమర్శలు.. కాపు ఓటర్లలో సానుభూతిని పెంచి, పవన్‌కు మరింత దగ్గరయ్యేలా చేసే ప్రమాదం కూడా ఉంది.ఇక్కడ అసలైన ప్రశ్న ఏమిటంటే.. ఒకవేళ వైసీపీ వ్యూహం ఫలించి, జనసేన లేదా కాపుల్లో పవన్ పై నమ్మకం కాస్త తగ్గితే.. జగన్ నేరుగా గెలిచేస్తారా? అంటే రాజకీయ విశ్లేషకులు కాదనే సమాధానం చెబుతున్నారు. ఎందుకంటే ఏపీలో యాంటీ-వైసీపీ సెంటిమెంట్ కేవలం కాపులకే పరిమితం కాలేదు. బీసీలు, ఎస్సీలలోని కొన్ని ప్రధాన వర్గాలు కూడా గత ఎన్నికల్లో వైసీపీకి దూరమయ్యాయి. కేవలం ఒక సామాజికవర్గాన్ని టార్గెట్ చేయడం వల్ల పోయిన ఓటు బ్యాంకు తిరిగి రాదు. మిగిలిన వర్గాల్లో నమ్మకం కలిగించకుండా కేవలం కూటమిని విడదీయాలని చూడటం వల్ల ఆశించిన ఫలితం దక్కకపోవచ్చునని చెబుతున్నారు. వైసీపీ ప్రస్తుతం ప్రజా పోరాటాలు, ప్యాకేజీలు, అభివృద్ధి వంటి అంశాల కన్నా సోషల్ ఇంజనీరింగ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కానీ ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినప్పుడే దానికి మైలేజ్ వస్తుంది. కూటమి ప్రభుత్వంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ఎత్తిచూపడం మానేసి.. కేవలం జనసేన ఓటు బ్యాంకును చీల్చడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుంటే.. అది న్యూట్రల్ ఓటర్లలో వైసీపీపై మరింత ప్రతికూలతను పెంచే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్‌ను ఒక సామాజికవర్గ నాయకుడిగా ఫ్రేమ్ చేయాలనేది వైసీపీ దీర్ఘకాలిక వ్యూహం. దీనికి పవన్ కల్యాణ్ తన డెలివరీ, అడ్మినిస్ట్రేటివ్ స్కిల్స్‌తో ఎలా కౌంటర్ ఇస్తారనే దానిపైనే ఏపీ భవిష్యత్తు రాజకీయాలు ఆధారపడి ఉంటాయి. కూటమి బలంగా ఉన్నంతవరకు ఈ సోషల్ ఇంజనీరింగ్ మైండ్ గేమ్స్ వర్కవుట్ కావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కుంగిపోతున్న ఊడల మర్రి..

ఒంగోలు, జూన్ 24,

మార్కాపురం జిల్లా కనిగిరి దుర్గం దొరువుకు వందల ఏళ్ల చరిత్ర ఉంది. కనిగిర కేంద్రంగా కొండపై ఓ కోటను నిర్మించి ఇక్కడ నుంచే రాజులు పాలన కూడా చేశారు. ఆ కనిగిరి కొండ కింద ఉండే దొరువు గట్టుపై ఓ పెద్ద మర్రి చెట్టు చరిత్రకు ఆనవాళ్లుగా ఉంది. ఇప్పుడు ఆ చరిత్రను చెరిపేసే దుశ్చర్యలను కొందరు చేస్తున్నారు. వారం రోజుల కింద రెండు భారీ కొమ్మలు విరిగిపోగా.. తాజాగా మరో నాలుగు నేలవాలడం ప్రకృతి ప్రేమికులను కలవరపెడుతోంది.చారిత్రక ప్రదేశాలను కాపాడాల్సిన అవసరం చాలా ముఖ్యం. అవి కేవలం చరిత్రకు ఆనవాళ్లు మాత్రమే కాదు.. మన భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలు కూడా. పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుత మార్కాపురం జిల్లాలోని కీలక ప్రాంతమైన కనిగిరి కోట ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగింది. కనిగిరి కొండ కింద ఉండే దొరువు మార్కాపురం జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. అక్కడ ఉన్న ఊడల మర్రి ఎవరో దుండగులు నిప్పు పెట్టడం ఇప్పుడు కలకలం సృష్టించింది.కనిగిరి దుర్గం దొరువు దగ్గర ఉండే మర్రిచెట్టుతో ఆ ప్రాంత ప్రజలకు ఎన్నో జ్ఞాపకాలు. చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా అందరూ ఆ ఊడల మర్రి కింద కాసేపు సేద తీరుతారు. ఆ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు అదో తీపి గుర్తు. పిల్లలు కాసేపు అక్కడికి వచ్చి ఆటలాడుకుంటూ ఉంటారు. ప్రకృతి ప్రేమికులు, ఎవరైనా



కొత్తగా వచ్చిన వాళ్లు ఆ ప్లేస్‌లో సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు.అలాంటి మహావృక్షానికి ఇప్పుడు పెద్ద ముప్పే వచ్చింది. వారం రోజుల కిందట రెండు భారీ కొమ్మలు విరిగిపోగా ఆదివారం రాత్రి మరో నాలుగు నేలవాలాయి. మర్రిచెట్టు మాను కూడా ఓ వైపు ఒరిగిపోయి కళా విహీనంగా మారిపోయింది. దాంతో పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణ శాస్త్రవేత్తలతో పరిశీలించి చెట్టు సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.అయితే, కొందరు వ్యక్తులు కావాలనే చెట్టు తొర్రల్లో నిప్పు పెట్టడంతో పాటు.. చెట్టు మొదలులో యాసిడ్ వంటివి పోయడంతో కొమ్మలు పటుత్వం కోల్పోయి ఒక్కొక్కటిగా విరిగిపోతున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ కొందరు వ్యక్తులు ఈ మర్రిచెట్టుకు దగ్గరలో ఉండే స్థలాన్ని ఆక్రమించేందుకు యంత్రాలతో చెట్టు కొమ్మలను నరికేశారని కూడా స్థానికులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఇప్పటికైనా అధికారులు పూనుకుని ఈ చారిత్రక ఆనావళ్లకు రక్షణ కల్పించాలని స్థానికులు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

# పాలనపై పట్టు తప్పుతోందా...

విజయవాడ జూన్ 24

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ దఫా ఎందుకో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పాలనను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వంపై పూర్తిగా గ్రిప్ కొరవడినట్లుంది. గతంలో ముఖ్యమంత్రిగా చూసిన చంద్రబాబుకు, నేటి చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ఈ మాట పార్టీ నేతలే చెబుతున్నారు. జగన్‌ను రాజకీయంగా బలహీనం చేయాలన్న ఆలోచన తప్ప పార్టీకి అండగా ఉన్న వారిని తమ వెంటనే ఉంచుకునే విషయంలో మాత్రం విఫలమవుతున్నారనిపిస్తుంది. అయితే చంద్రబాబు కు ఇది తెలియంది కాదు. వచ్చే ఎన్నికల్లో ఇటు పవన్ కల్యాణ్ మద్దతు, అటు బీజేపీ అండతో గెలుస్తామన్న ధీమాతోనే అలా వ్యవహరిస్తూ ఉండి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. విజయవాడ సాయికృష్ణ వ్యవహారాన్ని సరిగ్గా ప్రభుత్వం డీల్ చేయలేక పోయింది. అనవసర తల నొప్పిని కొని తెచ్చుకున్నట్లయింది. ఆదిలోనే చర్యలకు దిగి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సాయికృష్ణ వ్యవహారంలో ప్రధాన కారకులైన పోలీసులను సస్పెండ్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదు. అలాగే ఈ విషయంలో అసలు నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. చివరకు చంద్రబాబు రంగంలోకి దిగే వరకూ చర్యలు తీసుకోలేదు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ వ్యవహారాన్ని లైట్ తీసుకున్నారు. చివరకు సిట్ ను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సంఘటన తెలిసిన వెంటనే సమర్ధుడయిన టీడీపీ నేతను ఆ కుటుంబం వద్దకు పంపి ఉంటే బాగుండేది. వంగవీటి రాధా కృష్ణ లాంటి నేతలయితే మరింత బాగుండేదన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. వంగవీటి రాధా వెళ్లి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదంటున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకు ఉన్న కాపు సామాజికవర్గంపై వైసీపీ కన్నేసిందని తెలుసు. పవన్ కల్యాణ్ నుంచి ఆ వర్గాన్ని వేరు చేసే యత్నం చేస్తుందని తెలుసు. కానీ ప్రభుత్వం, పార్టీ కానీ పెద్దగా పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య తీవ్రమయిందన్న అభిప్రాయం టీడీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. రెండేళ్లు పూర్తయింది. మూడేళ్లు మరింత కూటమి ప్రభుత్వానికి కీలకం. కాపు,కమ్మ, బీసీ, మాదిగ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోకపోతే మాత్రం తీవ్ర నష్టం జరిగే అవకాశముంటుందన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతుంది. తస్మాత్ జాగ్రత్త.. అంటూ చెబుతున్నారు.

# పాలనపై పట్టు తప్పుతోందా...

విజయవాడ జూన్ 24,

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ దఫా ఎందుకో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పాలనను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వంపై పూర్తిగా గ్రిప్ కొరవడినట్లుంది. గతంలో ముఖ్యమంత్రిగా చూసిన చంద్రబాబుకు, నేటి చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ఈ మాట పార్టీ నేతలే చెబుతున్నారు. జగన్ ను రాజకీయంగా బలహీనం చేయాలన్న ఆలోచన తప్ప పార్టీకి అండగా ఉన్న వారిని తమ వెంటనే ఉంచుకునే విషయంలో మాత్రం విఫలమవుతున్నారనిపిస్తుంది. అయితే చంద్రబాబు కు ఇది తెలియంది కాదు. వచ్చే ఎన్నికల్లో ఇటు పవన్ కళ్యాణ్ మద్దతు, అటు బీజేపీ అండతో గెలుస్తామన్న ధీమాతోనే అలా వ్యవహరిస్తూ ఉండి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. విజయవాడ సాయికృష్ణ వ్యవహారాన్ని సరిగ్గా ప్రభుత్వం డీల్ చేయలేక పోయింది. అనవసర తల నొప్పిని కొని తెచ్చుకున్నట్లయింది. ఆదిలోనే చర్యలకు దిగి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సాయికృష్ణ వ్యవహారంలో ప్రధాన కారకులైన పోలీసులను సస్పెండ్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదు. అలాగే ఈ విషయంలో అసలు నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. చివరకు చంద్రబాబు రంగంలోకి దిగే వరకూ చర్యలు తీసుకోలేదు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ వ్యవహారాన్ని లైట్ తీసుకున్నారు. చివరకు సిట్ ను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సంఘటన తెలిసిన వెంటనే సమర్థుడయిన టీడీపీ నేతను ఆ కుటుంబం వద్దకు పంపి ఉంటే బాగుండేది. వంగవీటి రాధా కృష్ణ లాంటి నేతలయితే మరింత బాగుండేదన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. వంగవీటి రాధా వెళ్లి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదంటున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకు ఉన్న కాపు సామాజికవర్గంపై వైసీపీ కన్నేసిందని తెలుసు. పవన్ కళ్యాణ్ నుంచి ఆ వర్గాన్ని వేరు చేసే యత్నం చేస్తుందని తెలుసు. కానీ ప్రభుత్వం, పార్టీ కానీ పెద్దగా పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య తీవ్రమయిందన్న అభిప్రాయం టీడీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. రెండేళ్లు పూర్తయింది. మూడేళ్లు మరింత కూటమి ప్రభుత్వానికి కీలకం. కాపు,కమ్మ, బీసీ, మాదిగ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోకపోతే మాత్రం తీవ్ర నష్టం జరిగే అవకాశముంటుందన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతుంది. తస్మాత్ జాగ్రత్త.. అంటూ చెబుతున్నారు.

# ఎన్నాళ్లో వేచినన ఉదయం

## మూడో లైన్ కు ఓకే

గుంటూరు, జూన్ 24

గుంటూరు - బాపట్ల జిల్లాల సరిహద్దుల్లో ఉండే వేమూరు రైల్వేస్టేషన్‌కు మంచిరోజులు వచ్చాయి. రైల్వేస్టేషన్‌లో మూడో లూప్‌లైన్ నిర్మాణానికి రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం రూ.20.58 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో మూడో లూప్‌లైన్ నిర్మాణంతో పాటుగా ప్లాట్ ఫారంల విస్తరణ, తాత్కాలిక నిల్వకేంద్రాలు, అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో వేమూరు, తెనాలి ప్రాంత ప్రజలకు ఉపయోగం ఉంటుందని అధికారులు చెప్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలోని పలు రైల్వేస్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నాయి. తాజాగా వేమూరు రైల్వేస్టేషన్ కు మంచి రోజులు వచ్చాయి. బాపట్ల-గుంటూరు జిల్లాల సరిహద్దులలో వేమూరు రైల్వేస్టేషన్ ఉంటుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా రైళ్ల రద్దీ అధికంగా ఉంది. దీంతో గూడ్సు రైళ్లను ఆపేందుకు, సరుకు లోడింగ్ ప్రక్రియకు అంతరాయాలు కలుగుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారం చూపించేందుకు రైల్వేశాఖ వేమూరు రైల్వేస్టేషన్‌లో మూడో లూప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదించింది. తాజాగా ఇందుకోసం రైల్వేశాఖ నిధులు కేటాయించింది. వేమూరు రైల్వేస్టేషన్‌లో లోడింగ్, అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు గానూ.. మూడో లూప్‌లైన్ నిర్మాణం కోసం రైల్వేశాఖ రూ.20.58 కోట్ల నిధులు కేటాయించింది.మూడో లూప్ లైన్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే వేమూరు రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలకు అడ్డంకులు ఉండవని అధికారులు చెప్తున్నారు. సరుకు రవాణా చేసే గూడ్స్ రైళ్లను లూప్‌లైన్‌లోకి మళ్లించి.. సరకు లోడింగ్, అన్‌లోడింగ్ చేయవచ్చని చెప్తున్నారు. దీంతో రైళ్ల రాకపోకల సమయం ఆదా కావటమే కాకుండా, సరకు రవాణా వేగం కూడా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ లూప్‌లైన్ నిర్మాణంతో ఇటు బాపట్ల, అటు గుంటూరు రెండు జిల్లాలకు కూడా ప్రయోజనం చేకూరనుంది. మూడో లూప్‌లైన్ నిర్మాణంతో ఈ ప్రాంత రైతులు తమ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో, వేగంగా రవాణా చేసేందుకు వీలు కలుగుతుంది.అలాగే ఇతర రాష్ట్రాల నుంచి కూడా పురుగుల మందులు, ఎరువులు, విత్తనాలు వంటి వాటిని వేగంగా దిగుమతి చేసుకోవడానికి కూడా అవకాశం ఉందని రైల్వే అధికారులు చెప్తున్నారు. రైల్వేశాఖ కేటాయించిన రూ.20.58 కోట్లతో మూడో లూప్‌లైన్ నిర్మాణం మాత్రమే కాకుండా.. గూడ్స్ రైళ్లు సులువుగా వచ్చి వెళ్లేలా ప్లాట్‌ఫారాల విస్తరణ కూడా చేపట్టనున్నారు. రైల్వేస్టేషన్ వద్ద అంతర్గత రోడ్ల నిర్మాణం.. తాత్కాలిక నిల్వ కేంద్రాలను సైతం అధికారులు ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా కేంద్ర రైల్వేశాఖ తీసుకున్న నిర్ణయంతో వేమూరు, తెనాలి ప్రాంతంలోని కార్మికులు, హమాలీలు, ఆటో, లారీ డ్రైవర్లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని అధికారులు చెప్తున్నారు

=================

# ఆరు ఆలయాలకు శ్రీ వాణి నిధులు

విజయవాడ జూన్ 24,

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టు నిధులను ఉపయోగించి ఆరు దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఇందులో ఏపీ నుంచి మూడు ఆలయాలు, తెలంగాణలోని మూడు ఆలయాలు ఉన్నాయి. ఆయా ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం శ్రీవాణి ట్రస్టు నిధుల కేటాయింపునకు సైతం ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాటలో ఉన్న మహాకాళేశ్వర ఆలయానికి అత్యధికంగా రూ.4.60 కోట్లు కేటాయించారు.శహిందూ దేవాలయాల అభివృద్ధి. హిందూ ధర్మపరిరక్షణ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు, శ్రీవాణి ట్రస్ట్ తీర్మానాల మేరకు తెలుగు రాష్ట్రాలలోని ఆరు దేవాలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆరు ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చుచేసేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఇక ఆ ఆరు దేవాలయాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ధర్మవరం సిద్ధయ్యగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, అనకాపల్లి జిల్లా మునగపాకలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, కర్నూలు జిల్లాలోని హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ ఆలయం, తెలంగాణకు సంబంధించి సికింద్రాబాద్ శ్రీగిరిలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాట మహాకాళేశ్వర ఆలయం, సంగారెడ్డి జిల్లా కించన్ పల్లి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి.అలాగే ఏయే ఆలయాలకు ఎంత మొత్తం నిధులు కేటాయించాలనే దానికి కూడా ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలియజేసింది. ఈ ఆరు ఆలయాల్లో అత్యధికంగా దొమ్మాట శ్రీమహాకాళేశ్వర ఆలయం అభివృద్ధి కోసం 4 కోట్ల 60 లక్షలు శ్రీవాణి ట్రస్టు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించింది. మునగపాక వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.1.75 కోట్లు, హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ దేవాలయానికి రూ.1.10 కోట్లు, కించన్ పల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.1.09 కోట్లు, శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.50లక్షలు, ధర్మవరం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి రూ.50.85లక్షల చొప్పున కేటాయించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.

మరోవైపు శ్రీవాణి ట్రస్టు నిధులను కేవలం హిందూ దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. హిందూ ఆలయాలకు సంబంధించిన నిధులను వాటి పరిరక్షణకు మాత్రమే ఉపయోగిస్తామని ఆనం తేల్చిచెప్పారు. ఇదే సమయంలో షిరిడీ సాయిబాబా హిందూ ధర్మశాస్త్రాలలో లేరన్న దేవాదాయ శాఖ మంత్రి.. షిరిడీ సాయి ఆలయాలకు శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చు చేసేది లేదనే క్లారిటీ పరోక్షంగా ఇచ్చారు.

# జనసేన గూటికి అవంతి..



విశాఖపట్టణం, జూన్24

ట్రెండ్‌కి తగ్గట్టు ఎప్పటికప్పుడు పొలిటికల్ ప్లేగ్రౌండ్ మార్చే ఆ మాజీ మంత్రి ఇప్పుడు కొత్తగా ఆలోచిస్తున్నారా? ఇప్పటి వరకు తాను ఎంట్రీ ఇవ్వని పార్టీలోకి అడుగుపెట్టబోతున్నారా? ఆ మాజీ మంత్రి రాజకీయ గమ్యస్థానం ఫిక్స్ అయింది, ఇక పార్టీ మారే ముహూర్తమే మిగిలి ఉందన్న ప్రచారం నిజమేనా? ఎవరా ఎక్స్ మినిస్టర్? ఏ పార్టీలోకి వెళ్ళాలనుకుంటున్నారు? రాజకీయాల్లో ఎంత ఎక్కువ సహనంతో ఉంటే అంత మంచి పదవులు దక్కుతాయన్నది విస్తృతాభిప్రాయం. అందుకు చాలా ఉదాహరణలు కూడా కనిపిస్తుంటాయి. అదే సమయంలో దుందుడుకు నిర్ణయాలు తీసుకుని దెబ్బతిన్న వాళ్ళకు కూడా కొదవలేదు. ఈ విషయాన్ని బాగా ఒంటబట్టించుకుని సమయానుకూల నిర్ణయాలు తీసుకునే ఉత్తరాంధ్ర పొలిటికల్ లీడర్స్‌లో ఒకరు అవంతి శ్రీనివాస్. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఒకటి రెండు సార్లు మాత్రమే స్పందించిన అవంతి? రీఛార్జ్ మోడ్‌లోకి వచ్చారన్న సంగతి ఆసక్తి రేపుతోంది. అదే సమయంలో ఆయన ఏ పార్టీలో చేరతారన్న చర్చలు ఇంకా ఇంట్రస్టింగ్‌గా జరుగుతున్నాయి. రెండు సార్లు ఎమ్మెల్యే, ఒక సారి ఎంపీగా గెలిచిన ముత్తంశెట్టి శ్రీనివాస్ అలియాస్ అవంతి శ్రీనివాస్ మూడు సార్లు మూడు వేరువేరు పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఎన్నికలకు ముందు పోటీ చేసే సీటే కాదు, గెలిచే పార్టీ మీద ఆయన పర్ఫెక్ట్ సర్వేలతో రంగంలోకి దిగుతారనే ప్రచారం ఉంది. మెగాస్టార్‌గా చిరంజీవి ఊపు, కాపు ఫ్యాక్టర్ లెక్కలేసుకుని 2009లో తొలిసారి భీమిలి నుంచి ప్రజారాజ్యం పార్టీ తరపున బరిలో దిగి గెలిచారు అవంతి. తర్వాత 2014లో టీడీపీ గూటికి చేరి అనకాపల్లి ఎంపీగా విజయం సాధించారు. ఇక 2019లో వైసీపీలో చేరిన శ్రీనివాస్? పట్టుబట్టి మరీ భీమిలి అసెంబ్లీ సీటు దక్కించుకున్నారు. ఆ ఎన్నికల్లో గ్రేటర్ విశాఖ పరిధిలో మూడు స్థానాలు వైసీపీ గెలుచుకోగా నాలుగు సీట్లు టీడీపీ కైవసం చేసుకుంది. పెందుర్తి, గాజువాక నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఫస్ట్ టైం కావడం, కాపు ఈక్వేషన్‌తో వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఛాన్స్ కొట్టేశారాయన. నాడు మూడేళ్లు జిల్లాలో ఏకైక మంత్రిగా ఓ వెలుగు వెలిగారు. ఈ సమయంలో టీడీపీ, జనసేనలను విపరీతంగా టార్గెట్ చేసేవారు అంతి. ఆ విషయంలో సొంత సామాజికవర్గంలో వ్యతిరేకత వచ్చినా? పార్టీ లైన్ మాత్రం తప్పలేదనే నమ్మకాన్ని అధినాయకత్వానికి కలిగించగలిగారని అంటారు. దాంతో ఇక కప్పదాట్లు ఉండబోవని, ఫ్యాన్ పార్టీకి ఫిక్స్ అయ్యారనే అంతా ఊహించారు.కానీ? 2024 ఎన్నికలు ముగిసి కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కొత్త ఆప్షన్ ఎంచుకున్నారు ఈ మాజీ మంత్రి. వైసీపీ వైఫల్యాలను ఏకరువు పెట్టి మరీ బయటకు వచ్చారు. రాజకీయాల్లో తీరిక లేని కారణంగా ఫ్యామిలీ బిజినెస్ అయిన విద్యా సంస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టలేకపోయానని సన్నిహితులతో చెబుతూ వచ్చారు. దీంతో ఎన్నికలు సమీపించే వరకు ఆయన అదే స్టాండ్‌లో ఉంటారని అంతా భావించారు. కానీ? అవంతి మాత్రం అంతర్గతంగా కూటమి పార్టీలతో సఖ్యత కోసం ప్రయత్నిస్తున్నారట. ఆ దిశగా టీడీపీ, బీజేపీ పెద్దలకు దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉన్నట్టు చాలాకాలం ప్రచారం జరిగింది. అయితే, తనకు పొలిటికల్ విక్టరీని పరిచయం చేసిన చిరంజీవి ఫ్యామిలీతో ఉన్న పరిచయాల కారణంగా జనసేన వైపు మొగ్గు చూపవచ్చని అంటున్నారు. ఇందుకు రెండు కారణాలను కూడా చెబుతున్నారు కొందరు. ఒకటి నియోజకవర్గ పునర్విభజన కాగా? రెండోది పోటీకి అనువైన స్థానం ఎంపిక. అలాగే? మరోసారి ఎంపీగా పోటీ చేసే అవకాశం వస్తే బాగుండునని కూడా ఆశిస్తున్నారట. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే? భీమిలి రెండు సెగ్మెంట్స్ అవుతుందని అంటున్నారు. వాటిలోని ఒక సీటులో తాను పోటీ చేసే ఛాన్స్ వస్తుందన్నది అవంతి లెక్క అట. అలాగే అనకాపల్లి జిల్లా పరిధిలో కాపు ఓట్ బ్యాంక్ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకోవాలన్నది ఆయన సెకండ్ ఆప్షన్‌గా తెలుస్తోంది. ప్రస్తుతం తాను రాజకీయంగా న్యూట్రల్ అని బయటికి స్టేట్మెంట్ ఇస్తున్నా? లేటెస్ట్‌గా తన మనసులో మాటను సన్నిహితుల దగ్గర బయటపెడుతున్నారట. దాన్నిబట్టి చూస్తే?జనసేన వైపు అడుగులేయడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వచ్చే ఎన్నికల్లో జనసేన ఎక్కువ సీట్లు తీసుకుని పోటీ చేస్తుందన్న అభిప్రాయమైతే చాలా మందిలో ఉంది. దాంతో గ్లాస్ పట్టుకుంటే సేఫ్‌గా ఉంటామని మాజీ మంత్రి అనుకుంటున్నట్టు సమాచారం. అలాగే? జనసేన అధిష్టానానికి కూడా మొదట్లో అవంతి మీద ఉన్న అభిప్రాయం మారినట్టు తెలుస్తోంది. బలమైన నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారు ఆ పార్టీ పెద్దలు. ఇటువంటి తరుణంలో అవంతి ఎంట్రీకి అడ్డంకులు ఉండకపోవచ్చని, చాలా కాలంగా జరుగుతున్న ప్రచారం నిజం అయ్యే అవకాశాలే ఎక్కువంటూ పార్టీ వర్గాలు కూడా అంతర్గతంగా మాట్లాడుకుంటున్నాయి.

# భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

ముంబై, జూన్ 24,(

ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం యావత్ ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసింది. చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడడంతో ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరి, ఇంధన, వాణిజ్య సంక్షోభం తలెత్తేలా కనిపించింది. కానీ తాజాగా అమెరికా- ఇరాన్ మధ్య జరిగిన శాంతి ఒప్పందంతో చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి77.39 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతుంటే.. డబ్ల్యూటీఐ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి73.57 వద్ద ట్రేడ్ అవుతోంది.అయితే ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో, ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు అవసరానికి మించి పెరిగిపోతాయని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో ప్రపంచ చమురు సరఫరా, డిమాండ్ కంటే చాలా వేగంగా పెరుగుతుందని, తద్వారా 2027 నాటికి చమురు మిగులు ఏర్పడుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ పేర్కొంది. పశ్చిమ ఆసియాలో జరిగిన యుద్ధం కారణంగా రోజుకు 14 మిలియన్ బ్యారెళ్ల (ఎజూట) చమురు ఉత్పత్తి నిలిచిపోయిందని ఎఇం అంచనా వేసింది.క్రిస్టల్ ఎనర్జీ గ్లోబల్ అడ్వైజర్ క్రిస్టాఫ్ రూహ్ల్ అభిప్రాయం ప్రకారం.. 2027 నాటికి ప్రపంచ సరఫరా, డిమాండ్ కంటే రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 60 డాలర్ల కంటే కిందకు పడిపోయే అవకాశం ఉంది. దీని ప్రభావంతో భారత్‌లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని గేట్‌వే హౌస్‌లో ఎనర్జీ, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కనెక్టివిటీ సీనియర్ ఫెలో అమిత్ భండారీ తెలిపారు. అయితే ఈ తగ్గదల అనేది తక్షణమే ఉండకోవచ్చని.. దానికి దాదాపు 5-6 నెలల సమయం పడుతుందన్నారు.అంతేకాదు రాబోయే రోజుల్లో ప్రపంచ ఇంధన మార్కెట్లలో భారీ మార్పులు రాబోతున్నాయని నిపుణులు అంటున్నారు. 2027 నాటికి ప్రపంచ చమురు సరఫరా రోజుకు సుమారు 8 మిలియన్ బ్యారెళ్లు పెరుగుతుందని, కానీ డిమాండ్ కేవలం 2 మిలియన్ బ్యారెళు మాత్రమే ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీని వల్ల ప్రపంచ మార్కెట్‌లో భారీ ఎత్తున చమురు మిగులు ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇది ప్రపంచ దేశాలకు ఎంతగానో ఉపశమనాన్ని కలిగిస్తోందని.. ఇది ధరలను తగ్గించడమే కాకుండా.. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఏర్పడి కొరతను ఫుల్‌ఫిల్ చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు.అమెరికా-ఇరాన్ ఒప్పందం ఇలాగే కొనసాగితే గల్ఫ్ దేశాల నుండి చమురు ఎగుమతులు క్రమంగా పుంజుకుంటాయని ఎఇం భావిస్తోంది. శాశ్వత ఒప్పందం కుదిరి, ఇరాన్ ఎగుమతులపై ఆంక్షలు తొలగిపోతే, మరింత ముడి చమురు అంతర్జాతీయ మార్కెట్లలోకి వస్తుంది. ఇది సరఫరాను మరింత మెరుగుపరిచి, చమురు ధరలపై ఉన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొంది

# కూరలకు గాయాలు...

హైదరాబాద్, జూన్ 24

ఎల్‌నినో ఎఫెక్ట్‌తో తెలంగాణలో కూరగాయల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా జూన్ నెలలో కురవాల్సిన వర్షాలు ఈసారి జాడ లేకపోవడంతో కూరగాయల సాగు తీవ్రంగా దెబ్బతింటోంది. నీటి కొరత, పెరిగిన సాగు ఖర్చులు, తగ్గిన దిగుబడి అంతా కలిపి కూరగాయల భోజనం చేయాలంటే సామాన్యుడి జేబు ఖాళీ అవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో కూరగాయల దిగుబడి గణనీయంగా పడిపోయింది. చిక్కుడు, టమాటా, బీన్స్, క్యాబేజీ లాంటి కూరగాయల ఉత్పత్తి తగ్గిపోయింది. వర్షాభావంతో చిక్కుడు పంటలు ఎండిపోతుండగా, టమాటా దిగుబడి కూడా పూర్తిగా పడిపోయింది. మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్‌లో 50 నుంచి 60 రూపాయల మధ్య ఉన్న టమాటా, ఇప్పుడు ఇతర రాష్ట్రాల



నుంచి వస్తే తప్ప హైదరాబాద్ మార్కెట్‌లో దొరకని పరిస్థితి ఏర్పడింది. బీన్స్ రైతు బజార్లోనే కిలో 100 రూపాయలు ఉండగా, రిటైల్ మార్కెట్‌లో 150 నుంచి 180 రూపాయల వరకు అమ్ముడవుతోంది. చిక్కుడుకాయ కూడా రైతు బజార్లో 70 నుంచి 80 రూపాయలు ఉండగా, బయట మార్కెట్‌లో 150 రూపాయల వరకూ పలుకుతోంది.రైతు బజార్లలో సరుకు లేకపోవడంతో మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి అవుతున్నాయి. బోర్ నీళ్లనే వర్షం మాదిరిగా స్ప్రే చేస్తూ పంటలను బతికించే ప్రయత్నం చేస్తున్నామని రైతులు చెబుతున్నారు.ఎల్‌నినో పరిస్థితులు వస్తాయని ఆరు నెలల కిందటే హెచ్చరికలు వచ్చాయని, అందుకే పంటల మార్పిడిపై దృష్టి పెట్టామని రైతులు చెబుతున్నారు. వేసిన పంటలు కూడా మొలకెత్తే పరిస్థితి లేదంటున్నారు.ఒకప్పుడు తెలంగాణలో 5 లక్షల 52,000 ఎకరాల్లో పండిన కూరగాయలు 2025 సంవత్సరానికి 50,000 ఎకరాలకు పడిపోయింది. హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామాలు ఒకప్పుడు హార్టికల్చర్‌కు కేంద్రంగా ఉండేవి. కానీ రియల్ ఎస్టేట్ విస్తరణతో కూరగాయల సాగు క్రమంగా తగ్గిపోయిందని రైతు కమిషన్ సభ్యులు చెబుతున్నారు..ప్రభుత్వం కూడా కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించిందని అంటున్నారు. యాచారం మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కూరగాయల సాగు విస్తీర్ణం మూడు రెట్లు పెరిగినట్లు రైతు కమిషన్ మెంబర్లు చెబుతున్నారు.ఎల్‌నినో పరిస్థితులతో.. దిగుబడి తగ్గడంతో పాటు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూరగాయల దిగుమతులు తగ్గి.. కొరత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. రాబోయే రెండు మూడు నెలల్లో కూరగాయల ధరలు మరింత భగ్గుమనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కాక్రోచ్ పార్టీకి కోట్ల నిధులెలా వస్తున్నాయి...

హైదరాబాద్, జూన్ 24,

పగలేమో నిరసనలు చేస్తున్నారు. రాత్రి ఏమో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ప్రతి ప్రాంతంలోనూ నిరసన చేపట్టే ముందు హంగామా చేస్తున్నారు. ఇండిపెండెంట్ ఉద్యమాలు అని చెబుతూనే.. లగ్జరీ లెవెల్ లో నిరసనలు చేపడుతున్నారు. వాస్తవానికి ఇదంతా ఎలా జరుగుతోంది.. ఈ ఖర్చు మొత్తం ఎవరి భరిస్తున్నారు.. అభిజిత్ ఒక పిలుపు ఇవ్వగానే ఒక వర్గానికి సంబంధించిన మేధావులు ఎందుకు వస్తున్నారు.. వారంతా ఏం చేస్తున్నారు.. దీనిని ఎవరు నడిపిస్తున్నారు.. ఇప్పుడు ఇవే ప్రశ్నలు కొంతమంది పాత్రికేయులకు కలిగాయి. వారు ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేస్తే దారుణమైన నిజాలు వెలుగు చూశాయి. అప్పట్లో రైతు చట్టాలను కేంద్రం తీసుకొచ్చినప్పుడు టూల్ కిట్ ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మనదేశంలో చాలామంది సపోర్ట్ చేశారు. అందులో కమ్యూనిస్టు పార్టీలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఆకస్మాత్తుగా ఖలిస్తాన్ నినాదం పుట్టింది. ఆ తర్వాత ఢిల్లీలో ఎర్రకోట మీద జాతీయ జెండాకు బదులుగా వేర్పాటు వాదులు తమ జెండాను ఎగరవేశారు. దీంతో వారి ఎజెండా క్లియర్గా కనిపించింది. ఇప్పుడు కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో కూడా కొంతమంది పాత్రికేయులు లోతుగా దర్యాప్తు చేస్తే అసలు విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇదంతా కూడా కార్పొరేట్ టూల్ కిట్ మాదిరిగానే ఉంది.. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ వెబ్సైట్.. ఇతర సోషల్ మీడియా ఖాతాలు పనిచేయడం లేదు. అయినప్పటికీ వాటి సంబంధించిన డిజిటల్ వ్యవహారాలలో ఫుట్ ప్రింట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేసి కనిపిస్తున్నాయి.. పైగా నిరసనలు చేపడుతున్నప్పుడు దేశవ్యాప్తంగా నీట్ పరీక్షకు దరఖాస్తు చేసిన వారందరికీ సందేశాలు వెళుతున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ చేపడుతున్న నిరసనలో పాల్గొనాలని పిలుపులు వెళ్తున్నాయి. లక్షల మంది విద్యార్థులకు అలా సందేశాలు వెళ్లడం వెనక ఎగ్జామ్ జీట్ ఆప్స్ వాడుతున్నట్టు తెలుస్తోంది. డేటా హార్వెస్టింగ్ కూడా చేపడుతున్నట్టు సమాచారం. ఇదంతా అంతా సులువైన వ్యవహారం కాదు. దీని వెనక పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలు.. పేరుపొందిన హ్యాకర్లు పనిచేస్తూ ఉంటారు. బొద్దింకల ఉద్యమానికి వీరంతా ఎందుకు సపోర్ట్ చేస్తున్నట్టు.. ఎన్ని కోట్ల ఖర్చు ఎందుకు పెడుతున్నట్టు.. అదే ఆందోళన కలిగిస్తోంది. పైగా కాక్రోచ్ జనతా పార్టీకి అనుబంధంగా ఉన్న కొన్ని వెబ్సైట్లో సోలానా బిట్ కాయిన్ గేట్ వే లు కనిపిస్తున్నాయి. ఇవి మనీలాండరింగ్ వ్యవహారాలలో కీలకంగా ఉంటాయి. ఎందుకంటే వీటి ద్వారా సులభంగా నల్లధనాన్ని తెల్లగా మార్చవచ్చు. మనదేశంలో ప్రభుత్వ బ్యాంకుల సర్వర్లు ఒప్పుకోనప్పటికీ.. ఎప్పటికప్పుడు హ్యాకర్లు డొమైన్ లు మార్చుతున్నారు. ఇలా వందల కోట్ల డబ్బు ఖర్చు పెట్టడం.. తెర వెనుక కార్పొరేట్ వ్యక్తులు ఉండడం.. ఈ ఉద్యమంలో కొంతమందిని భాగస్వాములు చేయడం చూస్తుంటే దేశాన్ని అస్థిరపరిచే కుట్ర పన్నినట్టు తెలుస్తోంది..నీట్ పరీక్ష నిర్వహణ దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. ఇందులో చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయం కూడా తెలిసిందే. ఈ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టకూడదు. వారిపై చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, నీట్ లో లోపాలను సాకుగా చూపించి కొంతమంది కృత్రిమ ఉద్యమాలు సృష్టించి.. దేశంలో అస్థిరత సృష్టించే పనులు చేపడితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు. ఎందుకంటే ఈ దేశం అందరిది. ఈ దేశంలో ఏవైనా దారుణాలు జరిగితే బాధపడేది కూడా అందరే.




# భోపాల్ ఎఫెక్ట్...
# ప్రక్షాళనకు సిద్ధమైన ఏఐసీసీ

హైదరాబాద్, జూన్ 24, (

మధ్యప్రదేశ్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ అనూహ్యంగా తిరస్కరణకు గురికావడం.. ఇప్పుడు జాతీయ రాజకీయాలతో పాటు తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక పాత కేసుకు సంబంధించిన సమాచారాన్ని నామినేషన్ అఫిడవిట్‌లో దాచారనే నెపంతో ఆమె ఫామ్‌ను తిరస్కరించడం, దీనిపై సుప్రీంకోర్టు కూడా జోక్యానికి నిరాకరించడం కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద షాక్. అయితే, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఈ పొలిటికల్ డ్రామా వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కొందరు కోవర్టుల హస్తం ఉందనే సమాచారం వెలుగులోకి రావడం ఇప్పుడు రాహుల్ గాంధీ ఆగ్రహానికి కారణమైంది. రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకస్తురాలైన మీనాక్షి నటరాజన్‌ను మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ హైకమాండ్ భావించింది. అయితే, ఆమె నామినేషన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ కేవట్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. తెలంగాణలోని హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక ప్రైవేట్ కంప్లైంట్ వివరాలను అఫిడవిట్‌లో దాచారని రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జూన్ 9న ఆమె నామినేషన్ తిరస్కరణకు గురైంది. అయితే, అసలు మధ్యప్రదేశ్‌లో ఉన్న బీజేపీ నేతలకు.. తెలంగాణ కోర్టులో మీనాక్షి నటరాజన్‌పై ఆమె ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా ఉన్న కాలానికి సంబంధించి ఉన్న కేసు వివరాలు, నోటీసుల కాపీలు ఎలా దొరికాయనే దానిపై దర్యాప్తు చేయగా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీజేపీ సీనియర్ మంత్రి కైలాష్ విజయవర్గీయ సైతం కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాల వల్లే తెలంగాణ నుండి సమాచారం లీక్ అయింది అని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ అనుమానాలకు బలమిచ్చింది. మీనాక్షి నటరాజన్ తెలంగాణ ఇన్‌చార్జ్‌గా వచ్చిన తర్వాత పార్టీలోని కొందరు సీనియర్ల ఏకపక్ష నిర్ణయాలకు, గ్రూపు రాజకీయాలకు అడ్డుకట్ట వేశారు. ఈ క్రమంలో ఆమెపై కక్ష పెంచుకున్న తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన ఒక గ్రూపు.. ఆమెను రాజ్యసభకు వెళ్లకుండా దెబ్బతీయడానికి, హైదరాబాద్ కోర్టు డాక్యుమెంట్లను నేరుగా మధ్యప్రదేశ్ బీజేపీ నేతలకు చేరవేసి కోవర్టు రాజకీయం నడిపినట్లు ఏఐసీసీ వర్గాలు గుర్తించాయి. ఈ ద్రోహంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. ఏఐసీసీ తక్షణమే ఒక అంతర్గత విచారణ కమిటీని నియమించింది. సోషల్ మీడియా, అంతర్గత నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఈ కమిటీ ప్రాథమిక విచారణను పూర్తి చేసింది. తెలంగాణకు చెందిన ఒక కీలకమైన ఫస్ట్-టైమ్ ఎమ్మెల్యే ఈ డాక్యుమెంట్ల లీకేజీలో ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు కమిటీ నిర్ధారించినట్లు సమాచారం. పార్టీలో ఉంటూ ప్రత్యర్థి పార్టీకి సమాచారం అందించి, ఏకంగా ఏఐసీసీ ఇన్‌చార్జ్ నామినేషన్‌నే కొంపముంచిన సదరు ఎమ్మెల్యే వ్యవహారంపై హైకమాండ్ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. మీనాక్షి నటరాజన్ ఇష్యూలో సదరు ఫస్ట్-టైమ్ ఎమ్మెల్యేతో పాటు.. ఆయన వెనుక ఉండి నడిపించిన ఒక సీనియర్ నేతపై కూడా అధిష్ఠానం నజర్ పెట్టింది. ఈ కుట్ర వల్ల కాంగ్రెస్ ఒక విలువైన రాజ్యసభ స్థానాన్ని చేజేతులా కోల్పోవాల్సి వచ్చింది. దీనికి బాధ్యుడిగా తేలిన ఆ ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయడమా లేక షోకాజ్ నోటీసులు ఇచ్చి పక్కన పెట్టడమా అనే దానిపై కసరత్తు జరుగుతోంది. కేవలం ఆ ఒక్క ఎమ్మెల్యే మాత్రమే కాకుండా, తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో విమర్శలు ఎదుర్కొంటున్న మరికొందరు నేతలను కూడా పదవుల నుండి తొలగించే అవకాశం ఉందని, త్వరలోనే తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ ప్రక్షాళన ఖాయమని పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం సాగుతోంది. ఇలాంటి కోవర్టు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని రాహుల్ గాంధీ గట్టిగా భావిస్తున్నారు. పార్టీ లైన్ దాటిన వారు ఎంతటి వారైనా సరే.. సహించేది లేదనే బలమైన సంకేతాన్ని ఇవ్వడమే రాహుల్ గాంధీ ముఖ్య ఉద్దేశం. తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, అంతర్గత కుమ్ములాటలు జాతీయ స్థాయిలో పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆయన అసంతృప్తితో ఉన్నారు. మీనాక్షి నటరాజన్ వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతకు జరిగిన ఈ అన్యాయంపై కఠినంగా వ్యవహరించకపోతే క్యాడర్‌లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, అందుకే ఈసారి ప్రక్షాళన సమూలంగా, కఠినంగా ఉండబోతోందని భావిస్తున్నారు.

# షాద్‌నగర్ నియోజకవర్గానికి 27 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5.40 కోట్లతో నిర్మాణాలకు పరిపాలన అనుమతి
## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి
## ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున వ్యయం 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభం
## రూ.2కోట్లతో సీసీ రోడ్ల మంజూరు సర్పంచులు బాధ్యతాయుతంగా పనులు చేపట్టండి
## షాద్‌నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ స్పష్టీకరణ

రంగారెడ్డి జూన్ 24,

షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 27 కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పరిపాలన అనుమతి మంజూరు చేశారనీ షాద్‌నగర్ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" వెల్లడించారు. బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద ఈ పనులు చేపట్టనున్నట్టు ఆయన వెల్లడించారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ సమర్పించిన సాధ్యాసాధ్యాల నివేదిక, అంచనా వ్యయాల ఆధారంగా మొత్తం రూ.5.40 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ నిర్మాణాలు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేశారనీ ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వార్షిక మాస్టర్ సర్క్యులర్ 2024-25 ప్రకారం అనుమతించదగిన పనిగా పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధుల మేరకు దశలవారీగా పనులు చేపట్టనున్నారు. మొదటి విడతలో చౌదర్‌గూడ మండలంలోని చౌదర్‌గూడ, పెద్దాపూర్ గ్రామాలు, ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి తలా రూ.20 లక్షల చొప్పున అంచనా వ్యయాన్ని ఆమోదించారు. ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం కానుందని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి పరిపాలన అంశాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామపంచాయతీల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.

మంజూరైన గ్రామ పంచాయతీలు

ఫరూక్ నగర్ మండలంలో దొంతికుంట తండా, కిరాయి గుట్ట తండా, ముండూరి రాయి, నేరెళ్ల చెరువు, పీర్లగూడ, పులిచెర్లకుంట, రామేశ్వరం, రంగంపల్లి, శేరిగూడ, వెంకన్నగూడ తాండ, అయ్యవారిపల్లి, చౌదర్‌గూడ మండలంలో చౌదర్‌గూడ, పీర్జాపూర్, కేశంపేట్ మండలంఅల్వాల్, దత్తాయిపల్లికేశంపేట్, సంతాపూర్‌తుర్పుగడ్డ, దేవునిగూడకొందుర్గు మండలంలో చెర్కుపల్లి, ముట్పూర్,అయోధ్యపూర్ (టి), శ్రీరంగాపూర్, తంగెళ్లపల్లి,కొత్తూరు మండలంలో కోడిచెర్ల తండా, వైఎం తండానందిగామ మండలంతాళ్ళ గూడ ఈ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా సేవలు మరింత మెరుగుపడటంతో పాటు, ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయనీ, స్థానిక సంస్థల బలోపేతానికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఈ భవనాలు దోహదపడనున్నాయని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మరో రెండు కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల పనులు త్వరలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు నిధుల వినియోగం భవనాల నిర్మాణం తదితరు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా మసులుకోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు.. ఐఖ

# అదిలాబాద్ ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్

అదిలాబాద్, జూన్ 24,

వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా సరికొత్త పుంతలు తొక్కబోతోంది. జిల్లా అభివృద్ధికి గేట్‌వేగా మారనున్న అదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయని, త్వరలోనే దీనికి శంకుస్థాపన జరగనుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారికంగా ప్రకటించారు. ఢిల్లీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారుల మధ్య జరిగిన ముఖాముఖి భేటీలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై అత్యంత కీలకమైన అవగాహన కుదిరిందని, దీంతో జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం కాబోతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై ఉన్న అన్ని అనుమానాలకు ఈ ఢిల్లీ సమావేశం తెరదించిందని ఎమ్మెల్యే వివరించారు. ఎయిర్‌పోర్ట్ కోసం ఇప్పటికే గుర్తించిన 1,880 ఎకరాలకు అదనంగా, రన్‌వే విస్తరణ , భద్రతా ప్రమాణాల దృష్ట్యా మరో 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించనుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కు తక్షణమే 80 ఎకరాలు కేటాయించి, అక్కడ ఆధునిక టెర్మినల్ భవనం, విమాన రాకపోకలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయడానికి ఒప్పందం కుదిరింది. భూసేకరణ నిధుల విషయమై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి సానుకూలత వ్యక్తం చేశారని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. విమానాశ్రయ పరిధిలోని హైటెన్షన్ విద్యుత్ లైన్ల మార్పిడి కోసం రూ.340 కోట్లు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ.600 కోట్ల వ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా కేవలం ప్రయాణికుల రాకపోకలే కాకుండా, భారీ స్థాయిలో కార్గో సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీనివల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఉత్పత్తయ్యే వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులను దేశ విదేశాలకు నేరుగా ఎగుమతి చేసే సువర్ణావకాశం లభిస్తుందన్నారు. అంతేకాకుండా, విమానాల నైట్ హాల్టింగ్, రిపేర్ల కోసం ప్రత్యేక హ్యాంగర్ల ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందన్నారు. భూసేకరణ ముగిసిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు జిల్లా యువతకు మరో భారీ తీపి కబురును ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఆదిలాబాద్ రూరల్ మండల పరిధిలోని రామాయి?రాంపూర్ గ్రామాల మధ్య ప్రతిపాదిత 'రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ' నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల అనుమతులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే దీనికి కూడా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. రాబోయే ఒకటి నుంచి రెండేళ్ల వ్యవధిలోనే ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తి చేసి, సిమెంట్ ఉత్పత్తిని ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ భారీ పరిశ్రమ ద్వారా స్థానికంగా ఉండే సుమారు 2,000 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా , పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికేలా అదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సున్నపురాయి నిల్వలను టెండర్ల ద్వారా మరికొన్ని సిమెంట్ పరిశ్రమలకు కేటాయించే అంశంపై కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక చర్చలు జరుపుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. జిల్లాకు ఇంతటి భారీ మేలు జరుగుతున్న తరుణంలో ప్రతిపక్షాలు అనవసర రాజకీయ విమర్శలు మానుకుని, అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులకు సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బరి తెగిస్తున్న మైనింగ్ మాఫియా

కరీంనగర్, జూన్ 24,

తెలంగాణలో మైనింగ్, రవాణా మాఫియా ఏ స్థాయికి తెగబడిందో అద్దం పట్టేలా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యంత దారుణమైన ఘోరం చోటుచేసుకుంది. జిల్లా రవాణా అధికారి ఎం. వెంకన్న సోమవారం తెల్లవారుజామున చేల్పూర్ పరిసరాల్లో విధి నిర్వహణలో ఉండగా, బొగ్గు లోడ్‌తో వేగంగా దూసుకొచ్చిన ఒక లారీ ఆయనపై నుంచి దూసుకెళ్లింది. ఆర్‌టీఓ ఆఫీస్ సమీపంలో అక్రమ రవాణా, ఓవర్‌లోడింగ్ తనిఖీలు చేస్తున్న క్రమంలోనే ఈ ప్రమాదం జరగడం, ఘటనా స్థలంలోనే ఆయన ప్రాణాలు కోల్పోవడం రవాణా శాఖతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే, ఇది కేవలం యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదమా? లేక కావాలనే జరిపిన హత్యా అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన వెనుక బొగ్గు అక్రమ రవాణా మాఫియా హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. భూపాలపల్లి ప్రాంతంలో ఓవర్‌లోడింగ్ లారీలపై గత కొంతకాలంగా రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. డీటీఓ వెంకన్న లారీలను ఆపేందుకు ప్రయత్నించినప్పుడు, డ్రైవర్ లారీని ఆపకుండా నేరుగా ఆయనపైకే పోనిచ్చాడని ప్రత్యక్ష సాక్షుల సమాచారం. సాధారణంగా అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు వాహనాలను నెమ్మదించాల్సింది పోయి, ఏకంగా ఒక జిల్లా స్థాయి అధికారిని తొక్కుకుంటూ వెళ్లడం వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే అనుమానాలకు బలం చేకూరుస్తోంది. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి తమ దందా సాగించుకోవాలనే ప్లాన్‌లో భాగమేనా అనే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘోర ఉదంతాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని రవాణా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్‌ను ప్రత్యేక విచారణ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమాదం జరిగిన తీరు, లారీ ఎక్కడి నుంచి వస్తోంది, ఎవరికి చెందింది, డ్రైవర్ వెనుక ఎవరైనా ఉన్నారా? అనే పూర్తి వివరాలపై ఆయన క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. రహదారులపై అర్ధరాత్రి, తెల్లవారుజామున తనిఖీలు నిర్వహించే ఫీల్డ్ అధికారుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందనే ఆవేదన సిబ్బందిలో వ్యక్తమవుతోంది. విచారణ అధికారి ఇచ్చే నివేదిక ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ పనుల్లో ఉండే అధికారుల రక్షణ కోసం ప్రభుత్వం సరికొత్త భద్రతా ప్రోటోకాల్స్‌ను తీసుకురానుంది. రాత్రి వేళల్లో తనిఖీలు చేసేటప్పుడు ఎలాంటి రక్షణ పరికరాలు వాడాలి, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, పోలీసు బందోబస్తు ఎలా ఉండాలనే అంశాలపై ఒక ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ( ను ఖరారు చేయనున్నారు. నిజాయితీగా పనిచేసే ఒక ఉన్నతాధికారి విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోవడం వ్యవస్థను ఆలోచింపజేస్తోంది. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తేనే అసలు నిజాలు బయటకు రానున్నాయి. మైనింగ్, రవాణా మాఫియాల అండ చూసుకునే డ్రైవర్ ఈ సాహసానికి ఒడిగట్టాడా అనేది తేలాల్సి ఉంది.

=======================

# షాద్ నగర్ లో ఫుల్ డిమాండ్

రంగారెడ్డి, జూన్ 24,

హైదరాబాద్ దక్షిణ ప్రాంత రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో షాద్ నగర్ అకస్మాత్తుగా హాట్ టాపిక్‌గా మారింది. రీజినల్ రింగ్ రోడ్ సౌత్ పార్ట్ కనెక్టివిటీకి తోడు, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుకు ఇది అత్యంత సమీపంలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఈ రెండు భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పుణ్యమా అని గత కొంతకాలంగా స్తబ్దంగా ఉన్న షాద్ నగర్ పరిసరాల్లో ఓపెన్ ప్లాట్ల వ్యాపారం మళ్లీ అనూహ్యంగా పుంజుకుంటోంది. లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్‌కు ఇది గోల్డెన్ జోన్ గా భావిస్తున్నారు.ముచ్చర్ల పరిసరాల్లో నిర్మించతలపెట్టిన ఫ్యూచర్ సిటీలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ , డిజిటల్ హెల్త్ సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి మెగా ప్రాజెక్టుల వల్ల దక్షిణ హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఈ డెవలప్‌మెంట్ జోన్‌కు షాద్ నగర్ ఒక కనెక్టింగ్ గేట్‌వేలా మారుతోంది. ఇక్కడ స్థిరాస్తి కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఐటీ, ఫార్మా, పరిశ్రమల రంగాల్లో రాబోయే ఉపాధి అవకాశాల వల్ల భూముల ధరలకు తిరుగుండదనే అంచనాలు మార్కెట్‌లో వ్యక్తమవుతున్నాయి. దీంతో ఐటీ కారిడార్‌తో పోలిస్తే సామాన్యులకు, మధ్యతరగతి వర్గాలకు సైతం అందుబాటు ధరల్లో ప్లాట్లు దొరికే ఏకైక ప్రాంతం ఇదే కావడంతో కొనుగోలుదారులు ఇటువైపు క్యూ కడుతున్నారు.నేషనల్ హైవే-44 హైదరాబాద్-బెంగళూరు బైపాస్ పై ఉన్న షాద్ నగర్‌కు రీజినల్ రింగ్ రోడ్ అదనపు బూస్ట్‌గా నిలవనుంది. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారు కావడం, బడ్జెట్ కేటాయింపులపై స్పష్టత రావడంతో చుట్టుపక్కల ఉన్న సాగుభూములు అకస్మాత్తుగా వెంచర్లుగా మారుతున్నాయి. ఈ అంతర్గత అనుసంధానత వల్ల నగరంలోని ఏ మూలకైనా, విమానాశ్రయానికైనా నిమిషాల వ్యవధిలో చేరుకునే అవకాశం ఉండటంతో ల్యాండ్ వాల్యూస్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రముఖ వెంచర్ డెవలపర్లు గ్రీన్ ఫీల్డ్ ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్లను డీటీసీపీ అనుమతులతో శరవేగంగా మార్కెట్లోకి తెస్తున్నారు.ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ ప్రకారం.. షాద్ నగర్, జడ్చర్ల, బాలానగర్ , కొత్తూరు రూట్లలో ఓపెన్ ప్లాట్ల కొనుగోలు కోసం వారాంతాల్లో సైట్ విజిట్‌లు భారీగా పెరిగాయి. షార్ట్ టర్మ్ లాభాల కంటే, ఐదు నుంచి ఎనిమిదేళ్ల లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌తో వచ్చే వారికి ఇది అత్యంత సురక్షితమైన మరియు లాభదాయకమైన ప్రాంతమని క్రెడాయ్ ప్రతినిధులు సైతం విశ్లేషిస్తున్నారు. ఫ్యూచర్ సిటీ శంకుస్థాపన పనులు క్షేత్రస్థాయిలో ఊపందుకుంటే, ఇక్కడి ప్లాట్ల ధరలు ఊహించని రీతిలో డబుల్ అయ్యే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు

మెదక్, జూన్ 24,

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో అనుమతుల పేరుతో అక్రమ మట్టి రవాణా, ఇటుక బట్టీల నిర్వహణపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ రంగం విస్తరించడంతో ఇటుకల డిమాండ్ పెరిగింది. దీంతో మండలంలోని పలు ప్రాంతాల్లో అనుమతిలేని ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. అయితే కొన్ని ఇటుక బట్టీలు నిబంధనలు పాటించకుండా నిర్వహించబడుతు న్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటుకల తయారీ కోసం చెరువులు, కుంటలు, వ్యవసాయ భూముల నుంచి నల్లమట్టిని అక్రమంగా తవ్వి బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో భూసారం తగ్గిపోవడంతో పాటు వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. బట్టీల నుంచి వెలువడే పొగ, ధూళి కారణంగా గాలి కాలుష్యం పెరిగి ప్రజలు శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల పేరుతో పంట పొలాలకు అవసరమని అనుమతులు పొందిన కొందరు వ్యక్తులు ఆ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కొందరు రాత్రింబవళ్లు చెరువుల నుంచి నల్లమట్టి తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పర్యావరణ నిపుణులు కూడా ఇటుక బట్టీల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచిస్తున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై అధికారులు తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇటుక బట్టీలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. చెరువులు, కుంటలు, సొంత పట్టా భూముల్లో మట్టి తవ్వకాల కోసం ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు తీసుకోవాలి. రైతుల పేరుతో అనుమతులు పొంది ఇటుక బట్టీలకు మట్టి తరలించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. త్వరలో ప్రత్యేక విచారణ నిర్వహించి అనుమతులు లేని ఇటుక బట్టీలను సీజ్ చేస్తా. రైతుల పేరుతో అనుమతులు పొంది ఇటుక బట్టీలకు మట్టి తరలించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అనుమతుల్లో పేర్కొన్న ట్రాక్టర్లనే మట్టి రవాణాకు ఉపయోగించాలని, ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలి. అనుమతి లేకుండా చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి తవ్వకాలు జరిపితే కేసులు నమోదు చేస్తాం. అనుమతులు లేకుండా చెరువులు, కుంటలు లేదా ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు నిర్వహిస్తే సంబంధిత ట్రాక్టర్లు, జేసీబీలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం. మట్టి తవ్వకాలు, రవాణా కోసం రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అక్రమం గా నల్లమట్టి లేదా మొరం రవాణా చేస్తూ పట్టుబడితే వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# రియల్ ఎస్టేట్ లో ఓవర్ సప్లై థియరీ

## మిగిలిపోతున్న భారీ వెంచర్లు

హైదరాబాద్ జూన్ 24, (

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక సైలెంట్ క్రైసిస్ నడుస్తోంది. ఒకప్పుడు ఇండియాలోనే అత్యంత వేగంగా దూసుకుపోయిన ఈ ప్రాపర్టీ మార్కెట్, ఇప్పుడు విపరీతమైన ఓవర్‌సప్లై సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. హైదరాబాద్ లోకల్ మార్కెట్‌లో దాదాపు 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ నిపుణులు డాక్టర్ నంది రామేశ్వరరావు గారి అంచనా ప్రకారం? హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా అంతటా కలిపి లక్షల అపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి లేదా పనులు పూర్తికాక మధ్యలోనే నిలిచిపోయాయి.సోషల్ మీడియాలో కేవలం ఒక 50 వేల ఫ్లాట్లే అమ్ముడుపోకుండా ఆగిపోయాయని జరుగుతున్న ప్రచారంలో అస్సలు నిజం లేదని ఈ సంచలన నిజాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రౌండ్ రియాలిటీ అంతకంటే చాలా ఘోరంగా ఉంది. అందుకే ఇండస్ట్రీ ఇన్‌సైడర్స్ ఈ పరిస్థితిని బిల్డర్లు, ఇన్వెస్టర్లు, ఏజెంట్ల పాలిట గా అభివర్ణిస్తున్నారు.ఈ తీవ్రమైన మందగమనం అటు ప్రీమియం హై-రైజ్ లగ్జరీ ప్రాజెక్టులను ఇటు స్టాండ్-అలోన్ మల్టీ-స్టోరీ బిల్డింగులను సమానంగా దెబ్బతీసింది.

ది హై-రైజ్ క్లస్టర్స్ :

వెస్ట్రన్ హైదరాబాద్‌లోని మెయిన్ ఐటీ కారిడార్స్?ముఖ్యంగా కోకాపేట్, నార్సింగ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్ ఏరియాల్లో ఆకాశాన్నంటిన ల్యాండ్ రేట్ల వల్ల బిల్డర్లు విపరీతంగా అంతస్తుల మీద అంతస్తులు కట్టేశారు. ఒక్క కోకాపేట్ ఏరియాలోనే వేలాది హై-రైజ్ ఫ్లాట్లు ఫైనల్ స్టేజ్‌కు రాగా, ఇంకా వేల సంఖ్యలో ఫ్లాట్లు ప్లానింగ్, కన్స్ట్రక్షన్ స్టేజ్‌లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఎకరం భూమి ధర 2019లో ?39 కోట్ల నుండి ఇటీవల ఏకంగా ?237 కోట్లకు చేరింది. పెట్టిన ఖర్చు రికవర్ చేసుకోవడానికి బిల్డర్లు భారీ హై-రైజ్ కాంప్లెక్స్‌లు కట్టక తప్పలేదు.

ది స్టాండ్-అలోన్ మార్కెట్

లగ్జరీ జోన్స్ కాకుండా బయట చూసుకుంటే? కూకట్‌పల్లి, బాచుపల్లి, నాగోల్, ఉప్పల్, పటాన్ చెరు లాంటి ఏరియాల్లో 5 నుండి 10 అంతస్తులు ఉండే వేలాది స్టాండ్-అలోన్ బిల్డింగ్స్ వెలిశాయి. ఈ ప్రాంతాల్లోని లక్షలాది 2ఃఊఐ, 3ఃఊఐ ఫ్లాట్లను కొనడానికి ఇప్పుడు జనాలు అస్సలు ముందుకు రావట్లేదు.డిమాండ్ ఈ రేంజ్‌లో ఒక్కసారిగా పడిపోవడానికి కొన్ని బలమైన జియోపొలిటికల్ మాక్రో ఎకనామిక్, మరియు లోకల్ ఫ్యాక్టర్స్ కారణమయ్యాయి:

1. టెక్ లే-ఆఫ్స్ మరియు ఇన్‌కమ్ ఇన్సెక్యూరిటీ

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌ను నడిపించింది ఐటీ ఉద్యోగులే . అయితే గ్లోబల్ టెక్ లే-ఆఫ్స్, కంపెనీల స్ట్రాటజీలు మారడం, మరియు ఎంట్రీ లెవెల్ పనులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (రీప్లేస్ చేయడం వల్ల ఉద్యోగ భద్రత పై అందరికీ డౌట్ వచ్చింది. ఒకప్పుడు లగ్జరీ మార్కెట్‌ను శాసించిన, భారీ శాలరీలు తీసుకునే ఐటీ ప్రొఫెషనల్స్? ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందో అనే భయంతో పెద్ద పెద్ద కొనుగోళ్లను పోస్ట్‌పోన్ చేసుకుంటున్నారు.

2. అఫోర్డబిలిటీ డిస్‌కనెక్ట్

భూమి రేట్లు విపరీతంగా పెరగడం వల్ల 2,000+ స్క్వేర్ ఫీట్లు ఉండే ప్రీమియం హై-రైజ్ అపార్ట్‌మెంట్ల ధరలు ?2 కోట్ల నుండి ?5 కోట్ల రేంజ్‌కు చేరాయి. సాధారణంగా ?2 కోట్ల నుండి ?4 కోట్ల ఫ్లాట్ కొనాలంటే? 25% డౌన్‌పేమెంట్ ( కట్టి, మిగతా దానికి హోమ్ లోన్ లు చెల్లించాలి. దీనికోసం కొనేవాడికి సంవత్సరానికి కనీసం ?50 లక్షల నుండి ?60 లక్షల ఆదాయం (నెలకి దాదాపు ?4 లక్షల శాలరీ) ఉండాలి. అంత సీన్ ఉన్న జనాలు మార్కెట్లో చాలా తగ్గిపోయారు.

3. డిస్ట్రెస్ రీసేల్స్ పెరగడం

ఈ భయం కేవలం కొత్తగా కొనేవాళ్లలోనే లేదు. 2014-2024 మధ్య మార్కెట్ పీక్స్‌లో ఉన్నప్పుడు ప్రాపర్టీస్ కొన్న వేలాది మంది ఐటీ ఎంప్లాయిస్ మరియు ఇన్వెస్టర్లు? ఇప్పుడు ఉద్యోగాలు పోయి లేదా శాలరీ కట్స్ వల్ల భారీ హోమ్ లోన్ లు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. దీనివల్ల మార్కెట్లోకి సెకండరీ “డిస్ట్రెస్ సేల్స్” (నష్టాలకైనా సరే అమ్ముకోవడం) విపరీతంగా పెరిగాయి. వీరు తక్కువ రేటుకే ఫ్లాట్లను వదిలించుకోవడానికి ట్రై చేస్తుండటం బిల్డర్ల మార్కెట్‌ను మరిన్ని తిప్పలు పెడుతోంది.

4.హైడ్రా” ఇంపాక్ట్ మరియు పాలసీ మార్పులు

కొత్త గవర్నమెంట్ వచ్చాక తెచ్చిన హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ వల్ల చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తన రూటు మార్చడంతో ఈ పానిక్ కాస్త తగ్గినప్పటికీ? మొదట్లో వచ్చిన కూల్చివేతల భయం వల్ల జనాలు డబ్బులు పెట్టడానికి భయపడి వెనకడుగు వేశారు.లావాదేవీలుభారీగా పడిపోయినప్పటికీ, బిల్డర్లు ఇప్పటికే భారీ ల్యాండ్ కాస్ట్స్ వల్ల చాలా తక్కువ మార్జిన్స్‌తో రన్ అవుతున్నారు. కాబట్టి రే?ట ఏమీ దారుణంగా పడిపోవు. ధరలు తగ్గించడానికి బదులు, డెవలపర్లు కస్టమర్లను ఆకర్షించడానికి డిలేడ్ ఈఎంఐ స్కీమ్స్ బంగారం, లేదా లగ్జరీ కార్ల వంటి ఆఫర్లను ఇస్తున్నారు.సొంతంగా నివసించడానికి ఇల్లు కొనాలనుకునే నిజమైన ఎండ్-యూజర్స్ కోసం డాక్టర్ రామేశ్వరరావు గారు ఒక మంచి సలహా ఇస్తున్నారు. మార్కెట్లో నెలకొన్న ఈ స్తబ్దత ఒక అరుదైన, లాభదాయకమైన అవకాశం .“గడిచిన రెండేళ్లుగా రేట్లు పెద్దగా పెరగలేదు, బిల్డర్లు కూడా బార్గెన్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మీ దగ్గర గనుక ఫైనాన్షియల్ స్టెబిలిటీ ఉంటే, ఇల్లు కొనడానికి ఇదే కరెక్ట్ టైమ్. మళ్లీ ఇలాంటి ఛాన్స్ రాకపోవచ్చు.” అయితే, బిల్డర్లు రేరా అప్రూవల్స్ రాకముందే భారీ డిస్కౌంట్లు ఇస్తామనే “ప్రీ-లాంచ్” విషయంలో ఆయన గట్టి వార్నింగ్ ఇచ్చారు. అప్రూవల్ లేని ప్రాజెక్టులపై 90% అమౌంట్ ముందే కట్టేయవద్దని బయర్లను కోరారు; ఎందుకంటే దాదాపు 80% మంది చిన్న/కొత్త బిల్డర్లు ప్రస్తుతం ప్రాజెక్టులను టైమ్‌కి డెలివరీ చేయలేక చేతులెత్తేస్తున్నారు.మీ జీవితకాల సంపాదనను ఇన్వెస్ట్ చేసే ముందు ఖచ్చితంగా బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేయాలి: ఆన్‌లైన్‌లో రేరా నంబర్ వెరిఫై చేయండి, లీగల్ టైటిల్స్, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (ఇఅ) చెక్ చేయండి, మరియు అమ్మే వ్యక్తి/సంస్థ ఖచ్చితంగా రిజిస్టర్డ్ ల్యాండ్ ఓనర్ లేదా జాయింట్ వెంచర్ పార్టనర్ అవునో కాదో కనుక్కోండి.

========================

# సీఎస్‌గా సంజయ్ జాజు...?

హైదరాబాద్ జూన్ 24, తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కె. రామకృష్ణారావు పదవీ కాలం నెలాఖరులో ముగుస్తుంది. కొత్త సీఎస్ ఎంపికపై గత కొన్ని రోజులుగా సచివాలయ వర్గాల్లో ఉత్కంఠ నడుస్తోంది. ఈ రేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత నమ్మకస్తుడిగా, ఐటీ, పురపాలక శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న జయేష్ రంజన్ పేరు బలంగా వినిపించినప్పటికీ.. అనూహ్యంగా సంజయ్ జాజు వైపే ప్రభుత్వం మొగ్గు చూపినట్లు తెలుస్తోంది దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు రావడం కేవలం లాంఛనమేనని తెలుస్తోంది.తెలంగాణ క్యాడర్‌కు చెందిన సంజయ్ జాజు 1992 బ్యాచ్‌కు చెందిన అత్యంత సీనియర్ ఐఏఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్ర సర్వీసుల్లో ఆయనకు ఉన్న అపారమైన పరిపాలనా అనుభవం ఈ కీలక పదవికి ఆయనను ఎంపిక చేయడానికి ప్రధాన కారణమైంది. గతంలో ఆయన కేంద్ర రక్షణ శాఖ అదనపు కార్యదర్శిగా, సమాచార-ప్రసార శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం కేంద్రంలో డెవలప్‌మెంట్ ఆఫ్ నార్త్ ఈస్టర్న్ రీజియన్ కార్యదర్శిగా ఢిల్లీలో డెప్యుటేషన్‌పై సేవలందిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ అయిన శశాంక్ గోయల్ మరికొద్ది నెలల్లో రిటైర్ కానుండటం, మరో సీనియర్ అరవింద్ కుమార్ సస్పెన్షన్‌లో ఉండటంతో.. క్లీన్ ఇమేజ్, అపార అనుభవం ఉన్న సంజయ్ జాజుకు లైన్ క్లియర్ అయింది.సీఎం రేవంత్ ను సంజయ్ జాజు ఢిల్లీలో కలిశారు. ఆయనను కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ చేస్తూ కేంద్రం కూడా ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఏపీలో ఐటీ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో.. ప్రజలకు ప్రభుత్వ సేవలను డిజిటల్ రూపంలో చేరువ చేసిన విప్లవాత్మక మీసేవ పోర్టల్‌ను డిజైన్ చేసి, విజయవంతంగా అమలు చేసింది సంజయ్ జాజునే . ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ జాతీయ ఈ-గవర్నెన్స్ గోల్డ్ అవార్డు కూడా దక్కింది.సంజయ్ జాజు ఎంపిక వెనుక ఉన్న మరో ప్రధాన సానుకూల అంశం.. ఆయనకు కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ఉన్న సత్సంబంధాలు. ఢిల్లీ సర్కిల్స్‌లో మంచి పట్టున్న అధికారి కావడం వల్ల కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతుల సాధనలో ఆయన కీలకంగా మారుతారని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనికి తోడు ఆయన సర్వీస్ కాలపరిమితి 2028 మార్చి వరకు ఉండటం మరో పెద్ద అడ్వాంటేజ్. అంటే కొత్తగా వచ్చే సీఎస్ కనీసం రెండేళ్లకు పైగా సుదీర్ఘ కాలం పదవిలో కొనసాగే అవకాశం ఉంటుంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేత్రస్థాయికి తీసుకెళ్లవచ్చని రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు.

==================

# సాయికృష్ణది కస్టోడియల్ డెత్..

## రిమాండ్ రిపోర్ట్‌లో నిర్ధారించిన సిట్

గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వాస్పత్రిలో సీఐ నాగరాజుకు వైద్య పరీక్షలు పూర్తికావడంతో 2వ ఏజేఎస్ కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టుకు సిట్.. రిమాండ్ రిపోర్టును సమర్పించింది. రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక విషయాలను వెల్లడించింది. సాయికృష్ణది కస్టోడియల్ డెత్ అని, డెడ్‌బాడీని డెస్ట్రాయ్ చేశారని రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా కోర్టులో హాజరుపర్చలేదని సిట్ వెల్లడించింది. సాయికృష్ణను నాన్ బెయిలబుల్ వారెంట్‌లో తీసుకువచ్చి మాయం చేశారు. మే 5 నుంచి జూన్ 19 మధ్య కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టాం. 17 మంది సాక్షులను విచారణ చేశాం. ఫోరెన్సిక్ బృందం సాయంతో సీసీటీవీ కెమెరా ఫీడ్ స్వాధీనం చేసుకున్నాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో హిమజ అనే స్టేషన్ సిబ్బందిని విచారించాం. కృష్ణలంక పోలీస్టేషన్‌లో సీసీటీవీ ఫుటేజ్ డేటా సిస్టమ్‌లో లేదు. సాయికృష్ణ మృతదేహాన్ని పోలీస్ స్టేషన్‌లోనే చూసినట్లు... మే5 నుంచి మే8 మధ్య సాయికృష్ణని కృష్ణలంక పీఎస్‌లో చూసినట్టు ఎస్ఐ వాంగ్మూలం ఇచ్చారు’ అని రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. సాక్షాలను నాశనం చేయడానికి , పోలీసు కస్టడీలో లేకుండా పోవడానికి సీఐ నాగరాజే కారణం. సీసీటీవీ ఫుటేజ్ డేటా(1-5-26 నుంచి 1-6-26 వరుకు) డీవీఆర్‌లో లేకుండా చేశారు. ఫోరెన్సిక్ బృందానికి పరీక్ష కోసం డీవీఆర్‌లను పంపించాం. సాయికృష్ణ మరణించాడని తెలిసినా కూడా కృష్ణలంక పోలీస్ సిబ్బంది ఆ సమాచారం మేజిస్ట్రేట్‌కు చేరవేయలేదు. సాయికృష్ణ మరణించాడని అతని తల్లి స్టేషన్‌కు వెళితే సీఐ నాగరాజు దూషించాడు. హైకోర్టులో సాయికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ పిటిషన్ వేసినా కోర్ట్ ముందు వాస్తవాలను వెల్లడించలేదు. హైకోర్ట్ ముందు నిజాలు దాచారు , కోర్ట్‌ను తప్పుదోవ పట్టించారు. ఈ పరిణామాలన్నీ గమనించాక సైంటిఫిక్ ఎవిడెన్స్ చెరిపివేయడం ద్వారా సాయికృష్ణను హత్య చేశాడని గుర్తించాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో ఆధారాలు పూర్తిగా ధ్వంసం చేశారు. అన్ని అంశాలు తెలుసుకోవాలంటే నిందుతుడైన నాగరాజును విచారించాల్సి ఉంది. జూన్ 2 కంటే ముందే సాయికృష్ణ మరణించాడని మేము విశ్వస్తున్నాం. కస్టడీలో ఉండగా గాయాలపాలై మరణించాడని అన్ని ఆధారాలు స్పష్టంగా చెబుతున్నాయి’ అంటూ రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ వెల్లడించింది. చివరకు సాయికృష్ణను కస్టోడియల్ డెత్ చేశారని సిట్ నిర్ధారించింది.

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కంటోన్మెంట్ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించండి: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఈనెల 21న జరిగిన జూనియర్, సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి 12 బంగారు పతకాలు, 2 వెండి పతకాలను సాధించిన కంటోన్మెంట్ క్రీడాకారులు బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ ను తన నివాసంలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ పతక విజేతలను, వారి కోచ్‌లను మనసారా అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, మీరు మరింత కష్టపడి సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కంటోన్మెంట్ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని,మీ కలల సాకారానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని క్రీడాకారులకు కావాల్సిన ప్రత్యేక సహాయ సహకారాలన్నీ ప్రభుత్వం తరఫున అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడలను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా యువజన, క్రీడల అధికారి నందకిషోర్ గోకుల్, కోచ్ హేమలత, పతక విజేతలైన క్రీడాకారులు పాల్గొన్నారు

# రైతు సమస్యలను పరిష్కరించాలి.

## రైతుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24(భారత శక్తి):రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేసముద్రం తహశీల్దార్ వివేక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నీరుటి జలంధర్, బొబ్బల యాకూబ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలక వర్గాలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి కార్పొరేట్ బడా వ్యాపారులకు ఊడిగం చేసే విధానాలను వ్యతిరేకిస్తున్నామని, ఖరీఫ్ సీజన్ లో కల్తీ విత్తనాలు, నాసిరకం ఎరువులు పురుగు మందులను నివారించాలన్నారు. బ్యాంకులు సకాలంలో రైతులకు పంట రుణాలను స్కెల్ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలి. యాసంగి, వానాకాలం రైతు భరోసా ఇవ్వాలి. రైతు డిస్కంలను వెనక్కు తీసుకోవాలని, యూరియా యాప్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన పోటాష్, భాస్వరం, కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని, బ్యాంక్ రుణాలు 2006 అటవీ హక్కుల చట్టం



ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడు రైతులపై అటవీ అధికారుల వేధింపులు ఆపాలని, కౌలు రైతులకు ఋణార్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోడిశాల వెంకన్న, చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి: సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్రా శ్రావణ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి ):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 25 వ వార్డు లో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు కళాశాలను (కె జి బి వి )నేడు సెంటర్ ఫర్ ఎకనామిక్స్ మరియు సోషల్ స్టడీస్ వారు ఇన్వెస్టిగేటర్ జె సంపత్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ పర్సన్ మరియు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా నర్రా శ్రావణ్ మాట్లాడుతూ ప్రతి వర్షాకాల సమయంలో కృష్ణ కుంట కు సమీపంలో లో లెవల్ లో కస్తూర్బా గాంధీ పాఠశాల నిర్మించడం వలన పైనుండి వచ్చే వరద నీరు పాఠశాల లోపలికి చేరడం ద్వారా చదువుకునే విద్యార్థులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని అన్నారు. కావున బయట నుండి పాఠశాలలోకి వరద నీరు రాకుండా బయట ఉండే నేల కంటే పైకి మట్టి లేదా మొరం పోయాలని అన్నారు దాని వలన పాఠశాల లోపలికి వరద నీరు చేరకుండా ఉంటుందని అన్నారు. పాఠశాల నందు ప్రస్తుతం తాత్కాలిక వంట మనుషులు వంట చేస్తున్నారని శాశ్వత వంట మనుషులను కనీసం ఐదుగురిని నియమించాలని మరియు ఒక స్కావెంజర్ ని కూడా నియమించాలని డిమాండ్ చేశారు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కేజీబీవీ పాఠశాల నుండి ఇంటర్మీడియట్ కళాశాల వరకు అప్గ్రేడ్ కావడం వలన పాఠశాల యొక్క తగిన ఇన్ఫ్రా స్ట్రక్చర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల మరియు కళాశాలకు ఉపాధ్యాయులు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు రాకపోకలకు రోడ్లు సరిగా లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కేజీబీవీ తరపున నిధులు కేటాయించి రోడ్లు వేయించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ లో నుండి మురుగునీరు బయటికి వెళ్ళుటకు చాలా ఇబ్బందికరంగా ఉన్నందున వెంటనే కస్తూర్బా గాంధీ చుట్టూ సైడ్ డ్రైన కోసం కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు కళాశాల నిధుల కేటాయించవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ బొడ్డు భవాని గారు, కమ్యూనిటీ పర్సన్స్ మంద శంకర్, తండా శ్రీనాథ్, సోషల్ ఆడిట్ చేసిన వారిలో సిహెచ్ శ్రీనివాస్, జి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# "మాదకద్రవ్యాలకు నో... లక్ష్యాలకు యెస్" చెప్పండి. రేపటి భవిష్యత్తుకు మార్గదర్శకాలు మిరే.

## విద్యార్థులతో కలిసి గంజాయి వ్యతిరేక ప్రతిజ్ఞ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24( భారత శక్తి ):నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని, ప్రతి ఒక్కరూ తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. "సే నో టూ డ్రగ్స్ --" సే ఎస్ టూ లైఫ్ " అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఆచరణలో పెట్టాలని జిల్లా ఎస్పీ



డా. శబరీష్, అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన "మన ఊరు -- మన బాధ్యత" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, పాల్గొని విద్యార్థులకు గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో 9వ, 10వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఒక్కసారి వాటికి బానిసైతే చదువు, ఆరోగ్యం, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. విద్యార్థి దశలో లక్ష్యాలపై దృష్టి సారించి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా మంచి పేరు తీసుకురావాలని, చెడు స్నేహాలు, చెడు అలవాట్లు మరియు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అనంతరం గంజాయి వ్యతిరేక సందేశాలతో రూపొందించిన "ఘ్ంఎ చీశీ ంశీ ఐతీబస్త్రం" పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించి విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను సమాజానికి తెలియజేయడంలో యువత ముందుండాలని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన " వాలు అఫ్ ప్రామిస్" వద్ద విద్యార్థులందరితో కలిసి ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ తోటి విద్యార్థులను కూడా చెడు అలవాట్ల బారిన పడకుండా చైతన్యవంతులను చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ విద్యార్థులు వాల్ ఆఫ్ ప్రామిస్పై సంతకాలు చేశారు. వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గంజాయి రహిత సమాజ నిర్మాణానికి తమ మద్దతు ప్రకటించారు.

యువతలో చైతన్యం పెంపొందించడం ద్వారా మాత్రమే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ మరియు ఈగలు ఫోర్స్ చేపడుతున్న కార్యక్రమాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం అందించిన వారికి రూ.5,000 వరకు నగదు బహుమతి అందజేయబడుతుందని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొంటూ, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా 87126 56999 నంబర్కు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, సీఐ సత్యనారాయణ ఎస్సై క్రాంతి కుమారు పాఠశాల హెచ్ఎం, వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# ఈ నెల 28 న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి )ఈనెల 28వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 28వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పోలియో చుక్కల ప్రాధాన్యతను వివరించాలని చెప్పారు. జూన్ 28వ తేదీ తర్వాత కూడా సిబ్బంది ఇంటింటికి వెళ్లి, చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. అలాగే రానున్న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఆసుపత్రులకు రోగుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు,








మందులు అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తాం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరుపున బిఎల్ఎ లను నియమించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి )నుస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.


ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ వివరాలను సమగ్రంగా వివరించారు. ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారంలు ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో కూడా సమర్పించవచ్చునన్నారు. వివరాల పరిశీలన తర్వాత, ఎస్ఐఆర్ కి సంబంధించి, జూలై 31 వ తేదీన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ జాబితాను ప్రచురిస్తామని చెప్పారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ లో ఓటరు పేరు లేకపోతే తగిన ఆధారాలతో సంబంధిత ఫామ్ లను నింపి, ధ్రువీకరణ (డిక్లరేషన్) తో ఈఆర్ఓ లను సంప్రదించవచ్చునని చెప్పారు. ఫాం 6, 7, 8 ల గురించి వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు సంబంధించి ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరుపున బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఎ) లను నియమించాలని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా, పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. ఎప్పటికప్పుడు బిఎల్ఓ లు, బిఎల్ఎ ల తో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణలో బిఎల్ఎ లు తమ వంతు సహకారం అందించాలని చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓలు దేవీదాస్, మోహన్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్పల్లి మున్సిపల్ చైర్మన్, జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రిని సన్మానించిన కైలాస్ శ్రీనివాస్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జూన్ 24: బుధవారం కామారెడ్డి లో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ని సన్మానించిన కైలాస్ శ్రీనివాస్ రావ్ మాజీ మున్సిపల్ చైర్మన్, తెలంగాణ ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు ఆర్యవైశ్య మహాసభ రీజినల్ చైర్మన్ శనిశెట్టి గౌరీశంకర్, కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య యూవజన అధ్యక్షులు పెన్సిల్వార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి )జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిపై బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం (డిపిఓ), నిర్మల్ నుండి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న వివిధ కేసుల దర్యాప్తు, విచారణ పురోగతిని ఎస్పీ సమీక్షించారు. కేసులలో ప్రమేయం ఉన్న నిందితులపై చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే, కేసుల దర్యాప్తును మరింత వేగవంతం చేసి, అవసరమైన ఆధారాలను సేకరించి త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.దర్యాప్తు ప్రక్రియలో ఎటువంటి జాప్యానికి తావు ఇవ్వకుండా, ప్రతి కేసు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, కేసుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్వోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెల మృతి

జగిత్యాల, జూన్ 24 (భారత్ శక్తి): జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామ శివారులో విద్యుత్ షాక్‌కు గురై రెండు పాడి గేదెలు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం, కుంట సాయితేజ, ఇన్నారం పోచంకు చెందిన



రెండు పాడి గేదెలు గడ్డి మేతకు వెళ్లిన సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. మృతిచెందిన గేదెల విలువ ఒక్కొక్కటి సుమారు రూ.55 వేల వరకు ఉంటుందని రైతులు తెలిపారు.ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి తమను ఆదుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

# ధర్మపురి విద్యాభివృద్ధికి హెచ్ఏఎల్ చేయూత

## సీఎస్ఆర్ నిధులతో రూ.10 కోట్ల డిగ్రీ కళాశాల భవనం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషికి ఫలితం

జగిత్యాల, జూన్ 24 (భారత్ శక్తి): ధర్మపురి నియోజకవర్గంలో ఉన్నత విద్యాభివృద్ధికి మరో కీలక అడుగు



పడింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద రూ.10 కోట్ల వ్యయంతో ధర్మపురిలో నూతన డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హెచ్ఏఎల్ ప్రతినిధులు, జగిత్యాల జిల్లా యంత్రాంగం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, హెచ్ఏఎల్ ప్రాజెక్టుల విభాగం ప్రధాన అధికారి ఎ.వి. మురళీకృష్ణ, మానవ వనరుల విభాగ ఉప ప్రధాన నిర్వాహకుడు సూర్యకాంత్ రౌత్, మానవ వనరుల విభాగ సీనియర్ మేనేజర్ ఎన్. సత్యనారాయణ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి, గొల్లపల్లి మండలాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు ఈ కళాశాల ఉపయోగపడనుందని తెలిపారు.ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ అభ్యాస సదుపాయాలతో కళాశాల భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో విద్యారంగానికి సహకరిస్తున్న హెచ్ఏఎల్ యాజమాన్యానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, మంత్రి ఓఎస్డి విజయ్ కుమార్, జిల్లా అధికారులు, హెచ్ఏఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తినుబండారాల దుకాణదారులంతా తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి.

పట్టణంలోని మిఠాయి దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారి టి. సునీత.

గడువు ముగిసిన, లేబుళ్లు లేని ఆహార పదార్థాల గుర్తింపు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి )జిల్లా



ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత పట్టణంలోని మిఠాయి దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దాడులలో పలు దుకాణాలలో గడువు తీరిన మిఠాయిలు, చాక్లెట్లు, లేబుళ్లు లేని ఆహార పదార్థాలను గుర్తించారు. ఆయా మిఠాయి దుకాణాలపై తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. దుకాణదారులంతా ఆహార పదార్థాలకు సంబంధించి లేబుళ్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆహార పదార్థాల గడువు ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ, గడువు తీరిన ఆహార పదార్థాలను దుకాణాల నుంచి తొలగించాలని తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూడాలి
- కాంగ్రెస్ కార్యకర్తలు, బిఎల్ఏలు సమన్వయంతో పని చేయాలి
- బిఎల్ఏల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

భారత శక్తి, జూన్ 24 (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి):యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ూ×=) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్ల(దీూూ) కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం, అనర్హుల పేర్ల తొలగింపు వివరాల సవరణ వంటి అంశాలపై బూత్ స్థాయి ఏజెంట్లకు సమగ్ర అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతీ అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా దీూూలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు లేదా ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయించే ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. అలాగే ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. పార్టీ శ్రేణులు, దీూూలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వినియోగంపై ప్రతి కుటుంబానికి సమాచారం చేరవేయాలని సూచించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు "చాత్రింకి



గుంజ్" కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. అలాగే సీబీఎస్ఈ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది విద్యార్థులు తీవ్ర నిరాశకు గురై, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని, ప్రతీ విద్యార్థికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, పేపర్ లీకేజీలకు శాశ్వతంగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో రేపు నిర్వహించే "చాత్రింకి గుంజ్" కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, దీూూలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నాయకుల సందేహాలను నివృత్తి చేసి,కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: ధర్మపురి ఎస్ఐ మహేష్

జగిత్యాల, జూన్ 24 (భారత్ శక్తి): ధర్మపురి మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్‌లో డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఎస్ఐ జి. మహేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, విద్యార్థులు



చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, నైతిక విలువలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, కౌన్సిలర్ చిపిరిశెట్టి రాజేష్

జగిత్యాల, జూన్ 24 (భారత్ శక్తి): ధర్మపురి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన బండారి శంకర్, దీప దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, వార్డు కౌన్సిలర్ చిపిరిశెట్టి రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గృహప్రవేశం నిర్వహించిన కుటుంబ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకం పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష

## "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి )ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి అన్నారు.

"ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా 99 రోజుల ప్రణాళికలో శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఫోటో గ్యాలరీని కలెక్టర్, అధికారులతో కలిసి తిలకించారు.

శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాల వివరాలు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా



వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, అన్ని శాఖలు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు అన్ని శాఖల అధికారులు విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ శాఖల వారీగా సంబంధిత పథకాలు, సంక్షేమ ఫలాలు అన్ని అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. స్పష్టమైన ప్రణాళికతో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు వెల్లడించిన నివేదికలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల వల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇన్నోవేటివ్ ఆలోచనలతో అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రజల సమిష్టి భాగస్వామ్యం, అధికారుల కృషితోనే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" విజయవంతం: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్ర ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి భాగస్వామ్యం, అధికారుల కృషితోనే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు, గ్రామ, వార్డు సభలు, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, అరైవ్ అలైవ్ కార్యక్రమం, రైతు, మహిళా శిశు సంక్షేమ, విద్యా ఆరోగ్య, సంస్కృతిక, పర్యావరణ వారోత్సవాల పేరిట విస్తృత కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించి అధికారులంతా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించినట్లు వివరించారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న అంశాలను పరిష్కరించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంటల దిగుబడి అధికంగా వచ్చిందని, అధికారుల సమన్వయంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని పంటలను కొనుగోలు చేశామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం నిల్వ ఉంచేందుకు అవసరమైన గోదాములను నిర్మిస్తామని చెప్పారు. రెవెన్యూ కు సంబంధించిన అంశాలన్నీ తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారి ఇలంబర్తికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24 (భారత శక్తి )"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" సమీక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ప్రత్యేక అధికారి ఇలంబర్తికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



బుధవారం అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## బీఎల్ఏలకు రాజకీయ పార్టీలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

### ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలు, ప్రస్తుత పాస్ పోర్టు సైజ్ ఫొటో కూడా బీఎల్ఓలకు అందించాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, భారత శక్తి, జూన్ 24: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 55 మంది బీఎల్ఓ సూపర్ వైజర్లు, 549 మంది బీఎల్ ఓ లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో 4,75,694 మంది ఓటర్లు ఉండగా, 2,28,579 మంది పురుషులు, 2,47,072 మహిళలు, 43 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని వెల్లడించారు. వీరిలో 4,04,414 మంది మ్యాపింగ్ పూర్తి అయిందని, ఇంకా 71,280 మంది ఇంకా మ్యాపింగ్ చేయాల్సి ఉందని తెలిపారు. ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు ఈ నెల 25 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అలాగే ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తప్పనిసరిగా జూలై 31వ తేదీలోగా అందజేసి రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫారాలు నింపడంలో సహాయం అందించాలని ఆదేశించారు. ఫారాలతో పాటు ఎలాంటి గుర్తింపు కార్డుల జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, గుర్తింపు కార్డు వివరాలు బీ ఎల్ ఓ లకు ఇవ్వాలని సూచించారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ 31వ తేదీ జూలై రోజున పబ్లిష్ అవుతుందని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. డ్రాఫ్ట్ జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సరిగా కాకపోతే ఎన్నికల అధికారులు సంబంధిత వారికి నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఆ సమయంలో భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం పుట్టిన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని చెప్పారు. ఓటర్లు జశీవతీ.వఎఅ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఫారం-6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి.. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు. ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి.. తమ వివరాలు, ఫారాలు అందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవసేవ సేవ దృక్పథంతో ప్రతి ఒక్కరు పని చేయాలి.

### -రంగయ్య పల్లె సర్పంచ్ జమలాపురం మోహన్ రావు

రేగొండ, జూన్ 24 (భారత శక్తి):మానవ సేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో పనిచేయాలని గ్రామ సర్పంచ్ జములపురం మోహన్ రావు అన్నారు, బుధవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర సిబ్బంది లంసాని రమాదేవి నిర్వహించినటువంటి మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాదృక్పథంతో ముందు ఉండాలని అనుక్షణం ఆ భగవంతుడు ఆశీస్సులు సేవ రూపంలో అందుతాయని ఈ గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ కి సహకరించిన ఆజర హాస్పిటల్ యాజమాన్యానికి మరియు లయన్స్ క్లబ్ యాజమాన్యాన్ని అభినందిస్తూ వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు . గ్రామంలోఅనేకమంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్న సందర్భంలో ఈ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం గ్రామంలో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించి సేవ దృక్పథాన్ని అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలోఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకొని ఆరోగ్య సమస్యలకు వైద్య నిపుణుల చేత సలహాలు సూచనలు పాటించాలని వారు అందించేటువంటి మెడిసిన్స్ తూచా తప్పకుండా ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాలైనటువంటి ఆరోగ్య సమస్యలకు పురుషులు 98 మంది స్త్రీలు 84 మంది వైద్య సలహాలు తీసుకోవడంతో పాటు ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా అవసరమాగు మందులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆజర హాస్పిటల్ యాజమాన్యం మరియు లయన్స్ క్లబ్ కంటి పరీక్ష పరీక్ష నిర్వాహకులు వెంకటనారాయణ, ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది మహమ్మద్ చంద్‌పాషా ,అఖిల్ రచన మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి గ్రామస్తులు పాల్గొన్నారు



## యూరియా యాప్ ను తొలగించాలని ధర్నా

### రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య



భారత శక్తి, జూన్ 24 (యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి): రైతులకు ఇబ్బందిగా మారిన యూరియా యాప్ ను తొలగించి గతంలో మాదిరిగానే రైతులకు యూరియా సరఫరా చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట మండల తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా గురించి రైతులకు అర్థం కాకుండా యాప్ లను తీసుకొచ్చి ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే యూరియా యాప్ ను తొలగించాలని, రైతాంగానికి ఉపయోగపడే కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, రైతులు ఎన్ని ఎకరాలకు సాగు చేస్తే అన్ని ఎకరాలకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూన్ 30లోగా రైతులందరి ఖాతాల్లోకి రైతు భరోసా జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, రైతు సంఘం జిల్లా నాయకులు కల్లేపల్లి మహేందర్, కంబాల వెంకటేష్, రైతులు కొండయ్య, నరసింహారెడ్డి, అండాలు, వడ్లకొండ మధు, మిట్ట మధు తదితరులు పాల్గొన్నారు.





| టెస్ట్ పేరు | బయట అయ్యే ఖర్చు | ఎయిమ్స్‌లో అయ్యే ఖర్చు | మీకు మిగిలేది |
|---|---|---|---|
| కంప్లీట్ బ్లడ్ టెస్ట్ | ₹800 | ₹135 | ₹665 |
| లివర్ & కిడ్నీ టెస్ట్ | ₹2000 | ₹225 + ₹225 | ₹1550 |
| ECG + చెస్ట్ X-Ray | ₹700 | ₹50 + ₹60 | ₹590 |
| థైరాయిడ్ టెస్ట్ | ₹900 | ₹200 | ₹700 |
| మామ్మోగ్రఫీ | ₹4000 | ₹630 | ₹3370 |




Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy